

18 వ వసంతంలోకి

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





గురువారం 26 సెప్టెంబర్ 2024 పేజీలు 11


### రహదారులపై వరద నివారణకు

# వాటర్ హెూల్డింగ్ స్ట్రక్చర్

- జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట
- లక్ష లీటర్ల కెపాసిటీ నుండి 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ హెూల్డింగ్ స్ట్రక్చర్
- 100 కోట్ల అంచనా వ్యయంతో 50 వాటర్ హెూల్డింగ్ స్ట్రక్చర్స్‌ల నిర్మాణం చెయ్యాలి





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగరంలో వర్షాలు కురుస్తున్ననేపథ్యంలో రోడ్ల పై ఏర్పడిన వరద నివారణ చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిహెచ్ఎంసి అత్యంత కీలకంగా వ్యవహరిస్తుంది.వరదల వలన ట్రాఫిక్ కు ఇబ్బందులు ఏర్పడు తున్న నేపథ్యంలో ప్రధాన రహదారులపై నీరు నిలువకుండా శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్ చేపట్టాలని జిహెచ్ఎంసి ప్రతిపాదించింది.వర్షాకాలంలో నగరంలో భారీ వర్షాల వలన వాటర్ లాగింగ్ పాయింట్ వద్ద నీరు ఎక్కువగా నిలువడం మూలంగా మొత్తం రవాణా వ్యవస్థ నిలిచిపోవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు శాశ్వత పరిష్కారం

మిగతా 2లో

### మురుగు నీటి రహిత నగరంగా

# తీర్చిదిద్దాలని కేసీఆర్ లక్ష్యం

- కేటీఆర్
- కెసిఆర్ ముందు చూపుతోనే నగరంలో ఎస్టిపిల ఏర్పాటు.
- 4 వేల కోట్లతో నగరంలో ఎస్టీపిలు ఏర్పాటు
- ఒక్క కూకట్‌పల్లిలోనే నాలుగు ఎస్టీపిల నిర్మాణం
- హైడ్రా పేరుతో హైడ్రామాలు వద్దు
- హైడ్రా బాధితులకు అండగా ఉంటాం
- పేదలకు ప్రత్యామ్నాయం చూపించి ఇండ్లు కూల్చండి
- మూసీ ప్రాజెక్టుకు రూ.లక్షన్నర కోట్లా
- రేవంత్‌ను నిలదీసిన కెటిఆర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : దక్షిణాసియాలోని హైదరాబాద్ నగరాన్ని నూటికి నూరు శాతం మురికి నీటి రహిత నగరంగా మార్చాలనే గొప్ప లక్ష్యంతో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్టీపీ(మురుగు శుద్ధి కేంద్రం)లను ప్రారంభించామని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్లో నిర్మించిన ఎస్టీపీ(మురుగు శుద్ధి కేంద్రం)ని టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి తలసాని శ్రీనివాస్ యాదవ్, వివేకానంద, మాధవరం కృాఎష్ణారావు, రాజశేఖర్ రెడ్డి లతో పాటు పలువురు నాయకులతో పరిశీలించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ మహా నగరాన్ని ఒక విశ్వనగరంగా తీర్చిదిద్దాలనే దృఢ కసంకల్పంతో

మిగతా 2లో

# బిజెపి సభ్యత్వానికి అన్ని వర్గాల నుంచి అపూర్వ స్పందన



## ఎంపీ ఈటల రాజేందర్

మౌలాలి, మేజర్ న్యూస్: బిజెపి ప్రాథమిక సభ్యత్వం నమోదు కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం సాయంత్రం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కృాఎపా కాంప్లెక్స్ వద్ద బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మల్కాజిగిరి ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి సభ్యత్వ నమోదు తీసుకుంటున్నారని, వారి నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే రికార్డ్ స్థాయిలో బీజేపీ సభ్యత్వ నమోదు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

మిగతా 2లో

# పండిట్ దీన్ దయాల్ చూపిన మార్గం ఆచరణీయం

### మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు





మౌలాలి, మేజర్ న్యూస్ : పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చూపిన మార్గం ఆచరణీయమని మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు అన్నారు. బుధవారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా దీన్ దయాళ్ నగర్ లోని దీనదయాళ్ సేవా కేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఆయన, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏకాత్మమానవతా వాదాన్ని ప్రవచించి, అంత్యోదయ విధానాన్ని రూపొందించి, ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి పటిష్ట పునాదులు వేసిన పండిట్ దీన్ దయాళ్ ప్రతి బీజేపీ కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి మాట్లాడుతూ..పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అనేక సేవా కార్యక్రమాలును నిర్వహించారని తెలిపారు. దీన్ దయాళ్ నాయకత్వం, సేవాభావం నేటి తరం వారందరికి స్ఫూర్తి దాయ కమని, ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఆయన కన్న కలలు , అభివృద్ధి, సంక్షేమ భారత్ నిర్మాణానికి నేడు నరేంద్ర మోదీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో దీన్ దయాళ్ సేవా కేంద్రం వ్యవస్థాపకులు తీపిరెడ్డి సోమిరెడ్డి, అధ్యక్షుడు జూలూరి శ్రీనివాస్, కార్య దర్శులు సూర్యనారాయణ మూర్తి, కోశాధికారి రామకృష్ణ, సంఘ పెద్దలు రవీంద్రనాథ్ , వాసూజీ, జగదీష్, బీజేపీ వినాయక్ నగర్ అధ్యక్షులు ఓం ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, సాయి సురేష్, జ్యోతిర్మయి,సుమ లత, గోపాల్, జగదీష్ చారి, వెంకటేష్, కాలనీ వాసులు గడప నరసింగ్ రావు, ఉపేంద్ర, జగదీష్, ధీక్షిత్ , తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ మేయర్, మునిసిపల్ కమిషనర్‌లతో

# మేయర్ గద్వాల విజయలక్ష్మి భేటీ





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఇండోర్ తరహాలో క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంతడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకోసం మున్సిపల్ అధికారులు ఇండోర్కు వెళ్లి అధ్యయనం చేయాలని సూచించారు. ఈ మేరకు ఇండోర్ కు వెళ్లిన నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కార్పొరేటర్లు ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ్,ఇండోర్ మునిసిపల్ కమిషనర్ శివమ్ వర్మ ఐఏఎస్,అదనపు కమిషనర్ అభిలాష్ మిశ్రా ఐఏఎస్, ఇతర ఉన్నత అధికారులతో సమావేశం పాల్గొన్నారు. .ఈ సమావేశంలో ఇండోర్ నగరంలో అమలు అవుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, పారిశుద్ధ్యం నిర్వహణ, మరియు పట్టణాభివృద్ధి అంశాలను ప్రాథమికంగా పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇండోర్ లో అమలవుతున్న అభివృద్ధి విధానాలను పరిశీలించి, వాటిని గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అమలు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నాం అన్ని అన్నారు. ప్రత్యేకంగా, పట్టనాభివృద్ధి, పరిశుభ్రత, రహదారి నిర్వహణలో ఇండోర్ నగరం చూపిన విజయం చాలా అవసరం అని తెలిపారు.అంతేకాకుండా ఇండోర్ లో వినియోగిస్తున్న పర్యావరణ స్నేహపూర్వక పద్ధతులు మరియు ప్రభుత్వ కార్యక్రమాలను గమనించి, వాటిని ప్రోత్సహించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ముఖ్యమని నేను భావిస్తున్నాను అని స్పష్టం చేశారు.ఈ విధానాలు పరిశుభ్రత, పునరుత్పత్తి చేయగల శక్తి వనరులు, కార్బన్ ఉద్గారాలను తగ్గించడం, పచ్చదనంతో కూడిన ప్రదేశాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలను ప్రాధాన్యత ఇస్తాయి, ఇవి పర్యావరణానికి సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.ఘన వ్యర్థాల నిర్వహణ, నీటి నిర్వహణ, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ, ఇతర పౌర సేవలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ప్రాధాన్యంగా చేపట్టబడతాయి.ఈ కార్యక్రమాలలో ఆరోగ్యం మరియు పరిశుభ్రతను మెరుగుపరచడంలో ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం అని ఆయన చేర్చారు. ఈ కార్యక్రమం లో ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ్,ఇండోర్ మునిసిపల్ కమిషనర్ శివమ్ వర్మ ఐఏఎస్,అదనపు కమిషనర్ అభిలాష్ మిశ్రా ఐఏఎస్,ఇతర ఉన్నత అధికారులు,గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు శాఖ మహాసభలో జెండా ఆవిష్కరించిన మండల కార్యదర్శి ఎం. శంకర్

### ఏకగ్రీవంగా శాఖ కార్యదర్శిగా కృష్ణా నాయక్ ఎన్నిక



బాలానగర్ మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో సిపిఎం పార్టీ శాఖ మహాసభ కూకట్ పల్లి మండలోని శ్రీశ్రీ నగర్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. నూతన శాఖ కార్యదర్శిగా కె.కృష్ణా నాయక్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు సిపిఎం పార్టీ జెండాను మండల కార్యదర్శి ఎం శంకర్ ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి అనంతరం మహాసభ ప్రారంభించారు. సభాధ్యక్షులుగా కె. శ్రీను వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గత మూడు సంవత్సరాల ప్రణాళికను ఉద్దేశించి కార్యక్రమాల రిపోర్టింగ్ కృష్ణా నాయక్ ప్రవేశపెట్టారు. రిపోర్టింగ్ కూడా శాఖలో ఏకగ్రీవంగా ఆమోదించబడిందని, సమీక్ష భవిష్యత్తు కర్తవ్యాలను సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కార్యదర్శి ఎం శంకర్, మండల నాయకులు కృష్ణా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడిగా పని సమిష్టి కృషితో పార్టీ ఆశయాలకు అనుగుణంగా సీతారాం ఏచూరి బాటలో నడవాలని వారు పిలుపునిచ్చారు. నియోంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన గళమెత్తాలని కోరారు. పార్టీ విస్తరించడానికి పలు అంశాలపై కృషి చేయవలసి ఉందని, భవిష్యత్తు కాలంలో అన్ని బస్తీలలో పార్టీని విస్తరింప చేయాలని ఈ విషయంలో అందరూ భాగస్వాములు అవ్వాలని పిలువు నిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా వామపక్ష ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయని, అందులో భాగంగానే శ్రీలంకలో కమ్యూనిస్టు పార్టీ విజయం సాధించిందని వారికి జేజేలు పలికారు. ఉద్యమాల పోరాటాలతోనే పార్టీ విస్తరణ జరుగుతుందని, ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులపై ప్రజల్లో నమ్మకం ఏర్పడుతుందని భారతదేశంలో లౌకిక ప్రజా స్వామ్య రాజ్యాంగ పరిరక్షణను కాపాడాలని బీజేపీ మతోన్మాద దాడులకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ధర్మారావు, శాఖ సభ్యులు, శివకుమార్, చిరంజీవి, బాలు, భాష తదితరులు పాల్గొన్నారు

## చారిత్రక నిజాం కాలేజీకి

# గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : చారిత్రక నిజాం కాలేజీకి గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. విద్యలో ఉన్నత ప్రమాణాలు కలిగి ఉంటూ ఇటీవలే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ ( ఎన్ ఐ ఆర్ ఎఫ్) కు సంబంధించి జాతీయస్థాయిలో 101-150 బ్యాండ్ విడ్త్ ను నిజాం కళాశాల సాధించింది. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ ఆఫ్ విండ్ సర్ ( కెనడా ) గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ కెరియర్ ఫోరం ( జి ఈ సి ఎఫ్) వారు కలిసి సంయుక్తంగా నిజాం కళాశాలను గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు కు ఎంపిక చేశారు. నగరంలో ఈ నెల 25న ( బుధవారం )జరిగిన కార్యక్రమంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ( ఐఏఎస్ ) నవీన్ మిట్టల్ చేతుల మీదుగా నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి . బీమా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ .లింబాద్రి కూడా పాల్గొన్నారు. అవార్డు సాధించినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. బీమా మాట్లాడుతూ ... తమ కళాశాలలో అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థుల సమిష్టి కృషి ఫలితమే ఉన్నత విద్యా ప్రమాణాలు సాధించామని, దీన్ని గుర్తించి నిజాం కళాశాలకు గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు ను అందించడం పట్ల యూనివర్సిటీ ఆఫ్ విండ్ సర్ ( కెనడా ) గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ కెరియర్ ఫోరం ( జి ఈ సి ఎఫ్) సంస్థలకు ప్రొఫెసర్ బి. బీమా కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తమపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. విద్యా, పరిశోధనలతో పాటు వివిధ జాతీయస్థాయి అంతర్జాతీయ సంస్థలతో కలిసి మరింత ముందుకు సాగుతూ అకాడమిక్ ఎక్సలెన్సును మరింత ఉన్నత ర్యాంకుల దిశగా తీసుకుపోతామని తెలియజేశారు.

## మహిళ అదృశ్యం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):మహిళ అదృశ్యమైన ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కోనసీమ జిల్లాకు చెందిన మాడపాటి నవీన్ రాజా కొన్ని సంవత్సరాల క్రితం తన జీవనోపాధి కోసం తుక్కుగూడకు వచ్చి మిర్చి బజ్జి సెంటర్ నడుపుతున్నాడు. ఒక నెల క్రితం అతని భార్య మాడపాటి గీతాంజలి (28) కతర్ దేశం నుండి వచ్చి తుక్కుగూడలో అతనితో ఉంటుంది. ఈ నెల 23న సుమారు 8 గంటలకు అతని భార్య ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో నవీన్ రాజా ఆమె గురించి చుట్టు పక్కల ఉన్న తన బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని మాడపాటి నవీన్ రాజా పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యా దు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



(BY ORDER OF THE HON'BLE CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD)
IN THE COURT OF THE HON'BLE XXVADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD:
O. S. No. 309 OF 2024

Between:
1. Chaganti Viswanatha Rao, S/o. Late C. B. Sarma Aged about 61 years, Occ: Retd. Employee,R/o. H. No. 6-3-596/18, Plot No. 23, Venkatramana Colony, Khairthabad, Hyderabad - 500 004. 2. Tatavarthy Rama Lakshmi, W/o. T. Ramakrishna (D/o. Late C. B. Sarma) Aged about 70 years, Occ: Housemaker, R/o. 13-6-463/A/8/A, Tallagadda, Opp. Kabbadi Stadium, Medipatnam, Hyderabad - 500 067. 3. Chaganti Aruna, W/o. P.V. Anantha Bhasker (D/o. Late C. B. Sarma) Aged about 62 years, Occ: Housemaker, R/o. 1-8-530, Street No. 7, R.K. Electronics, Chikkadpally, Hyderabad - 500 020. …Plaintiffs

AND

1. Greater Hyderabad Municipal Corporation, Represented by its Commissioner, Near Tank Bund, Hyderabad.
2. All Others Concerned …Defendants

NOTICE

To,
All Others Concerned

The General Public are hereby informed that Chaganti Viswanatha Rao, S/o. Late C.B. Sharma, Tatavarthy Rama Lakshmi, W/o. T. Ramakrishna (D/o. Late C. B. Sarma) and Chaganti Aruna, W/o. P.V. Anantha (D/o. Late C. B. Sarma) (hereinafter collectively referred to as Our Clients) have preferred a Suit seeking declaration of Chaganti Viswanatha Rao as the owner of residential House bearing No. 6-3-596/18, admeasuring 231 Sq. Yds in Plot No. 23, Survey No. 260 (Old) of Shaikpet Village, Venkatramana Colony, Khairthabad, Hyderabad - 500 004 (hereinafter referred to as the property and more fully described in the Schedule of Property), in accordance with the will dated 08.03.2015 and to declare Our Clients as the legal heirs of the deceased Late Mr. Chaganti Bheema Shankara Sarma alias C.B. Sarma and Late Chaganti Sita Maha Lakshmi.
Any person/s having any right/claim or interest in respect of being the legal heirs of the deceased Late Mr. Chaganti Bheema Shankara Sarma alias C.B. Sarma and Late Chaganti Sita Maha Lakshmi and/or the property are hereby called upon to appear before the Hon'ble XXV Addition Chief Judge, City Civil Court at Hyderabad on 16.10.2024 either in person or through a Counsel. If you fail to appear before the Hon'ble Court, then the matter will be decided accordingly.

SCHEDULE OF PROPERTY:

All that piece and parcel of the residential House bearing No. 6-3-596/18,admeasuring 231 Sq. Yds in Plot No. 23, Survey No. 260 (Old) of Shaikpet Village, Venkatramana Colony, Khairthabad, Hyderabad - 500 004, and bounded by North:Plot No. 22; South: Plot No. 24, East:40 Feet wide road, West: 30 Feet wide road

SREERAM VISWANATH K, Advocate
3rd floor, JK Enclave, Rao and Raju Colony, Road No. 2, Banjara Hills, Hyderabad - 500 034,
Cell: +91 - 9951555351

# గీతమ్‌లో ఘనంగా ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం

## విజేతలకు బహుమతుల ప్రదానం



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్ బుధవారం 'ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం- 2024 ఘనంగా నిర్వహించారు. 'ప్రపంచ అవసరాలను తీరుస్తున్న ఫార్మసిస్టులు' అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నిపుణులు పాల్గొని ఫార్మా రంగ అభివృద్ధి. విస్తరణ,ఉపాధి అవకాశాల పై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న హైదరాబాద్ లోని ఔషధ నియంత్ర మండలి (ఇండియా) డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ డాక్టర్ ఎం.రాంకిషన్ మాట్లాడుతూ, ఔషధ నియంత్రణ మండలి విధులు, పాత్ర, ఔత్సాహిక ఫార్మసిస్టులకు ప్రభుత్వ శాఖలలో అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను వివరించారు. ఔషధ భద్రత, నియంత్రణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చేయడంలో ఫార్మసిస్టుల కీలక పాత్రను నొక్కి చెప్పారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న బొటానిక్ హెల్త్ కేర్ డైరెక్టర్, పరిశోధనా విభాగాధిపతి డాక్టర్ హెచ్.ఎన్. శివప్రసాద్, నివారణ ఆరోగ్య సంరక్షణకు పెరుగుతున్న ప్రాధాన్యాన్ని వివరి ంచారు,మ నదేశంలో న్యూట్రాస్యూటికల్స్ పెరుగుదల, ఆ రంగ అభివృద్ధి, వినూత్న పరిష్కారాలు, ముఖ్యంగా అమెరికా, దక్షిణ కొరియా వంటి దేశాలలో మన సహజ సిద్ధ ఔషధాలకు పెరుగుతున్న మార్కెట్ ను వివరించారు. ఔత్సాహికులు క్లినికల్ పరిశోధన లేదా న్యూట్రాస్యూటికల్స్ వంటి రంగాలలో సొంత కంపెనీలను స్థాపించవచ్చంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. మరో ఆత్మీయ అతిథి, కేర్ టీఆర్యూ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డాక్టర్ ప్రియాంక దాస్, రోగి భద్రత, రక్షణ ప్రాధాన్యాన్ని వివరించారు. ముఖ్యంగా ఫార్మకోవిజిలెన్స్, ఫార్మా పరిశ్రమలో కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్. వినియోగంతో పాటు ఆ రంగంలోని డ్రగ్ సేఫ్టీ అసోసియేట్, క్లినికల్ రీసెర్చ్ అసోసియేట్, పీవీ కంప్లియన్స్ మేనేజర్, అగ్రిగేట్



రిపోర్ట్ రెట్టర్ వంటి పలు కెరీర్ అవకాశాలను ఆమె ఉటంకించారు. తొలుత, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథులను స్వాగతించి, సత్కరించారు, ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల క్రియాశీల పాత్రను వివరించారు. ఈ సందర్భంగా ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీ 'జీ- ఫార్మ నెక్సస్' పేరుతో రూపొందించిన తొలి పత్రికను ఆవిష్కరించారు. ఇది ఫార్మసీ స్కూల్ ఎదుగుదలకు తోడ్పడమే గాక, విస్తరణ ప్రయత్నా లకు ఉపకరిస్తుందన్నారు. ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన, గోడ పత్రికల రూపకల్పన, క్విజ్, మౌఖిక ప్రదర్శన వనంటి పలు పోటీల విజేతలకు బహుమతుల పంపిణీతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# మాదాపూర్ ఐటీసీ కోహినూర్ హొటల్ వద్ద ఫుట్ పాత్ వ్యాపారుల ఆందోళన



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ ఐటీసీ కోహినూర్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఫుట్పాత్ వ్యాపారులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఎటువంటి సమాచారం లేకుండా రాయదుర్గం ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తమ సామగ్రిని తీసుకెళ్లారని వారు ఆరోపిస్తున్నారు.రాయదుర్గం కేబుల్ బ్రిడ్జి సమీపంలో హోటల్ కోహినూర్కు ఎదురుగా గత కొంతకాలంగా ఫుట్పాత్పై పదుల సంఖ్యలో ఫుడ్ స్టాల్స్ ఇతర దుకాణాలు వెలిశాయి.దీంతో ఆ ప్రాంతంలో తీవ్రంగా ట్రాఫిక్ జామ్ ఏర్ప డుతోంది. అయితే, ఫుట్పాత్పై దుకాణాలు తొలగించాలని ట్రాఫిక్ సిబ్బంది నోట ీసులు ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోయింది.అక్కడికి వచ్చే వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు చలాన్లు విధిస్తున్నా రోడ్లపైనే వాహనాలను నిలువు తు న్నారు.దీంతో బుధవారం ఉదయం టీఎస్ఐఐసీ అధికారులు ట్రాఫిక్ పోలీసుల సా యంతో కోహినూర్ హోటల్ వద్ద ఫుట్ పాత్ పై వెలసిన దుకాణాలను తొలగించి, సామగ్రిని అక్కడి నుంచి పీఎస్కు తరలించారు.దీంతో వీధి వ్యాపారులు ఆందోళనకు దిగారు.తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పండింట్ దీన్దయాళ్ పాధ్యాయ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిప్రసాద్ గౌడ్

### ఇందిరా మహిళ శక్తి పథకంతో...

# స్వయం సహాయక సంఘాలకు ఉపాధి అవకాశాలు

## జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఇందిర మహిళ శక్తి స్కీమ్ లో భాగంగా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించటానికి శేరిలింగంపల్లి జోన్ లో ఉన్నటువంటి ప్రధాన కూడళ్ల దగ్గర అలాగే పార్కులలో క్యాంటీన్ లను ఏర్పాటు చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పాలసీ పేరుతో మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడం కోసం బుధవారం అడిషనల్ కమీషనర్ (అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్) జిహెచ్ఎంసి వారితో జోనల్ లో అని సర్కిల్ల ప్రాజెక్టు అధికారులతో కలిసి జడ్సీ ఉపేందర్రెడ్డి మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ కమీషనర్ చంద్రకాంత్ రెడ్డి, ఆల్ ప్రాజెక్టు అధికారులు, డీసీ యూసఫ్ గూడ, జకీయ సుల్తానా, శేరిలింగంపల్లి సర్కిల్ డీసీ ముకుంద రెడ్డి, ఫైనాన్షియల్ అడ్వైజర్ సుధాకర్ , ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ విజయ్ కుమార్, యూసఫ్ గూడా సర్కిల్ మెడికల్ ఆఫీసర్ సాల్మన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాల్ ఉపాద్యాయ జయంతి సందర్భంగా బుధవారం బిజేపి చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు నాదం అద్వర్యంలో కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆనంతరం భారతీయ జనతా పార్టీ ప్రాధమిక సభ్యత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధికార ప్రతినిధి లక్ష్మణ్ గౌడ్,అసెంబ్లీ మీడియా సెల్ కన్వీనర్ తాళ్ల ఆనంద్ గౌడ్,జిల్లా యువమోర్చా అధ్యక్షులు చల్లా ప్రభాకర్,నాయకులు విద్యాసాగర్,గణేష్ ముదిరాజ్,రాంబాబు,దయానంద్,శ్రీనివాస్ ముదిరాజ్, అప్పినాయి,వెంకటేష్,పవన్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

### బీజేపీ సేవాపక్షంలో భాగంగా

# రక్తదానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులైన దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2, గాంధీ జయంతి వరకు దేశం మొత్తము సేవా పక్షం పేరుతో సేవా కార్యక్రమాలను బిజెపి పార్టీ నిర్వహించడం జరుగుతుంది . ఈ సందర్భంగా గన్ ఫౌండ్రీ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కింగ్ కోఠి హాస్పిటల్ లో సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్నాథ్ పర్యవేక్షణలో రక్తదాన కార్యక్రమంను నిర్వహించారు. బిజెపి కార్యకర్తలు నితిన్, యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నితిన్, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు సోను సింగ్ ,బూత్ ప్రెసిడెంట్ సురేందర్ శర్మ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భీశ్వ ఓం ప్రకాష్, జ్ఞానేశ్వర్ , డివిజన్ అధ్యక్షులు అజయ్ తుల్జాన్, ప్రధాన కార్యదర్శి దీపక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### అగ్రిటెక్ సొల్యూషన్స్‌పై ఆరోపించిన

# ఆర్థిక మోసానికి టీ హబ్ స్పష్టత



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆర్థిక మోసం ఆరోపణలు ఎదుర్కుంటున్న ల్యాబ్2ల్యాండ్ అగ్రిటెక్ సొల్యూషన్స్ స్వతంత్ర సంస్థగా పనిచేస్తుందని టి-హబ్ స్పష్టం చేయాలనుకుం టోంది. ల్యాబ్ 2 ల్యాండ్ సంస్థ టీ హబ్ వద్ద కార్యాలయ స్థలాన్ని అద్దెకు మాత్రమే తీసుకుంది. టీ హబ్ యాక్సిలరేటర్ లేదా గ్రోత్ ప్రోగ్రామ్లలో దేనికీ మద్దతు లేదు, నిధుల పరంగా ఇంకా వేరే ఏ విధమైన అనుబంధం లేదు. ల్యాబ్ 2ల్యాండ్ వ్యాపార కార్యకలాపాలు, నిర్ణయాలలో టీ హబ్ ప్రమేయం లేదు. ఈ విషయంపై టీ హబ్ సీఈవో మహంకాళి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మేము ఖచ్చితమైన రిపోర్టింగ్ను ప్రోత్సహిస్తాము.స్థలాన్ని లీజుకు ఇచ్చే స్టార్టప్ల టీ-హబ్ యొక్క నిర్మాణాత్మక కార్యక్రమాల ద్వారా మద్దతు ఇచ్చే స్టార్టప్ల మధ్య తేడాను గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను మేము నొక్కిచెప్తాము అన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ సాయిరాంనగర్ కాలనీలో డ్రైనేజీ పొంగి పోర్లుతుండటంతో స్థానికులు స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి దృాఎష్టికి తీసుకెళ్లారు.దీంతో వెంటనే స్పందించిన కార్పోరేటర్ సంబంధిత అధికారి రోహిత్ సమాచారం అందించారు. తక్షణమే కాలనీలో రెండు పీట్ల పైప్ లైన్ నిర్మాణం చేపట్టాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు పవన్,అశోక్ గౌడ్,మచ్చశ్రీకాంత్ గౌడ్,రాజు,నాగార్జున,మహేష్ తదితరులు పాల్గోన్నారు.

# రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

**తెలంగాణ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నేతల విజ్ఞప్తి**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణలో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ల పదవీ విరమణ బెనిఫిట్స్ ను, అదే రోజు అందించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన ప్రభుత్వంలో చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ అధ్యక్షులు ఏ శ్రీనివాసరావు ,ప్రధాన కార్యదర్శి రాజ మల్లారెడ్డి , కోశాధికారి కాసిం పీరా లు కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా ఉన్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో అసోసియేషన్ నేతలతో కలిసి 33 జిల్లాల నుంచి తరలివచ్చిన నేతలతో కలిసి రాష్ట్ర కార్యవర్గ ప్రథమ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ను తమ సంక్షేమం కోసం ఏర్పాటు చేసుకున్నామన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో రిటైర్డ్ అయి ఉన్న దాదాపు 20వేల మంది పోలీస్ ఉద్యోగుల సంక్షేమం కోసం తాము నిరంతరం పని చేయనున్నట్లు వెల్లడించారు. రిటైర్డ్ అయిన తమకు, ఇప్పటికీ సర్వీస్ బెనిఫిట్స్ అందక కుటుంబ పరంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నట్లు ఆవేదన చెందారు. తమ మెడికల్ అలవెన్సును 600 నుంచి 1000 కి పెంచాలని, ఆరోగ్య భద్రతను రూ.2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచాలని కోరారు. ప్రతి జిల్లాలో తమ అసోసియేషన్ కార్యాలయం కొరకు 300 గజాల స్థలాన్ని కేటాయించాలని తెలిపారు. నగరంలో తమ కార్యకలాపాల కోసం పాత కోటర్స్ ను కేటాయిస్తే రాష్ట్ర కార్యాలయముగా నడుపుకుంటామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. త్వరలో 33 జిల్లాలలో తమ అసోసియేషన్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. గత కొన్ని ఏళ్లుగా నడుస్తున్న రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ సంఘాలన్నింటినీ కలిపి నేడు ఒక నూతన తెలంగాణ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. దీనిని ఏకగ్రీవంగా ఈనెల 18 న మీడియా ముఖంగా ప్రకటించినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి రాజమహేలి గౌడ్ దేవేంద్ర రెడ్డి ఉపాధ్యక్షులు సుదర్శన్ రాజు రాజా రపు సంజీవరెడ్డి గుర్రపు గారి రాజులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు వివాదంపై నిరసన - అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్



డిప్యూటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్ : లడ్డు తయారీలో జంతువుల కొవ్వులను వాడారు అనే వివాదంపై ఈరోజు లష్కర్ జిల్లా సాధన సమితి గుర్రం పవన్ కుమార్ ఆధ్వర్యంలో నామాల గుండు వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నామాలు గుండు వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నోముల ప్రకాష్ గౌడ్, పార్టీలకతీతంగా బిజెపి నాయకుడు రవి ప్రసాద్ గౌడ్. కాంగ్రెస్, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు పవన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అత్యంత పరమ పవిత్రమైన తిరుపతి లడ్డు అనగానే ప్రతి ఒక్క హిందువు పవిత్రంగా కళ్ళకు అద్దుకొని తినే ఆ ప్రసాదంలో కూడా ఇలాంటి జంతు కొవ్వులను కలపడం నాణ్యతలేని కల్తీ నెయ్యిని వాడడం చాలా దారుణం అని, దీనికి సంబంధించిన అధికారులను పాలకమండలిని విధుల నుంచి తొలగించి, కఠినంగా శిక్షించాలని లేనిపక్షంలో తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు రవి ప్రసాద్ గౌడ్, మేకల సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, ఆకారం రమేష్, టిడిపి నాయకులు మహేందర్ యాదవ్, కె కొమరయ్య, రమేష్, ప్రవీణ్, కుంచాల ఏడుకొండలు, కరాటే రాజు బాలరాజు యాదవ్, లష్కర్ జిల్లా కన్వీనర్ కొండల్ వెంకటేశ్వరరావు, ప్రభు గుప్త సునీల్, కృష్ణ ముదిరాజ్, శైలేందర్, మిట్టపల్లి బాబురావు, అశోక్, అశోక్ చారి, టిఆర్ఎస్ శేఖర్, మహాత్మా లలిత సహస్రనామ పారాయణ మండలి సత్యవతి, విశాలాక్షి, జబర్దస్త్ ఆర్టిస్టు శ్రీహరి, లయన్స్ క్లబ్ రామారావు, పర్రె గోపాల్,వివేక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం మద్దతు ప్రకటించారు. అదేవిధంగా పంచ ఆశయ పరిషత్ బ్రాహ్మణ సంఘం ప్రధాన కోశాధికారి జగన్ బృందం మద్దతు ప్రకటించారు.



కాప్రా,మేజర్ న్యూస్..ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నుండి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర స్కూల్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఇవి నర్సింహ్మారెడ్డిని బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు పాఠశాలలో టీచర్లు లేని చోట ఉపాధ్యాయులను నియమించాలని,గదుల కొరత ఉన్న దగ్గర అదనపు తరగతి గదులు నిర్మించాలని ఎమ్మెల్యే కోరారు. వెంటనే స్పందించిన నర్సింహ్మారెడ్డి తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎస్వి విద్యలోనే కాదు క్రీడల్లో కూడా ముందంజ




జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీకృష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు హైదరాబాద్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు నిర్వహించిన 68 వ ఎస్ జి ఎఫ్ డిస్ట్రిక్ట్ లెవెల్ ఇంటర్ స్కూల్ కరాటే టోర్నమెంట్ అండర్- 14 లో పాల్గొని విజయాన్ని సాధించారు. ఆరవ తరగతి చదువుతున్న సాహితి అనే విద్యార్థిని గోల్డ్ మెడల్ సాధించి ,స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో ఎంపిక అయింది. అంతేకాకుండా ఎనిమిదో తరగతి చదువుతున్న పి.లోహిత్ శౌర్య , ఏడవ తరగతి చదువుతున్న ఏ .చక్రేష్ కుమార్ అనే విద్యార్థులు కాంస్య పతకాన్ని సాధించారు. పాఠశాల వ్యవస్థాపకులు మరియు చైర్మన్ శిరీష భవాని శంకర్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు, కరాటే మాస్టర్ వాసుదేవ్ కి అభినందనలు తెలియజేశారు. పాఠశాల యాజమాన్యం , చిన్నారులకు విద్యారంగంలోనే కాకుండా క్రీడారంగంలో కూడా ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. ఎస్ ఎస్ ఎస్ వి విద్యార్థిని విద్యార్థులు విద్యారంగంలోనే కాకుండా క్రీడారంగంలో కూడా రాణించడంతో హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్టీసీ అభివృద్ధిలో డ్రైవర్, కండక్టర్ల పాత్ర అభినందనీయం

**- హయత్‌నగర్-1 డిపో మేనేజర్ విజయ్**



హయత్‌నగర్, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అభివృద్ధిలో డ్రైవర్, కండక్టర్, మెకానిక్ ల పాత్ర ఎంతో గొప్పదని హయత్ నగర్-1 డిపో మేనేజర్ విజయ్ అన్నారు. బుధవారం హయత్‌నగర్-1 డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యధిక ఆదాయం తెచ్చిన కండక్టర్లకు, ఇందన పొదుపు చేసిన డ్రైవర్లకు నగదు పురస్కారాలు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన ఉదయశ్రీ, రమాదేవి, లక్ష్మారెడ్డి, ప్రశాంత్, సురేందర్ నగదు పురస్కారాలతో అభినందించారు. సంస్థ ప్రయాణికులకు మరింత చేరువ అయ్యేందుకు ప్రవేశపెట్టిన టికెట్ బుకింగ్ యాప్, గమ్యం యాప్, ట్విటర్, యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ యాప్ లను డౌన్లోడ్ చేసుకొని సంస్థ అందించే సదుపాయాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో సహాయ మేనేజర్ విజయ కుమారి పాల్గొన్నారు.

# స్వరబ్రహ్మ బాలసుబ్రమణ్యం వర్ధంతి

**అన్నదాన వితరణలో పాల్గొన్న వక్కలంక శ్రీనివాసరావు**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : సరాగ సరస సంప్రదాయుడు, స్థితప్రజ్ఞుడు, అద్వితీయుడు, పాటలకు ఆటలు నేర్పుతూ స్వరాలతో సరసాలు ఆడే సంగీత సాగరంలో 50 సంవత్సరాలుగా ఓలలాడుతూ తన తరువాత ఏ గాయకుడు అందుకోలేనంత స్థాయికి ఎదిగిన యస్పీ బాలసుబ్రమణ్యం నేటి వర్ధంతి సందర్భంగా బుధవారం అన్న ప్రసాదం కార్యక్రమాన్ని అమీర్ పేటలోని సారథి స్టూడియోలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణ సంఘ నాయకులు వక్కలంక శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొని ఆయనకు ఘన నివాళి అర్పించారు.. ఆయన మాట్లాడుతూ పాటలకు ఆటలు నేర్పుతూ స్వరాలతో సరసాలు ఆడే స్వరమాంత్రికుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం అని కితాబు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ బాలసుబ్రమణ్యం కుమారుడు ఎస్పీ చరణ్ ను కలిసి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. "పాడుతా తీయగా" అనే పదం మీ నాన్న గారి తీపి పలుకులు, ఈ రోజు మీ నాన్న గారు లేని రోజు అయినా ప్రతి తెలుగు వారి గుండెల్లో మీ నాన్న (ఎస్పీబాలసుబ్రమణ్యం) ఉన్నారు అని వక్కలంక శ్రీనివాసరావు ఈ సందర్భంగా అన్నారు. ఈ నేపథ్యంలో అన్న ప్రసాదం పలువురికి అందజేసి ఎస్పీ బాలసుబ్రమణ్యంగారి ఆశీస్సులు ప్రతి కళాకారులకు సంగీతం నేర్చుకున్న, నేర్చుకుంటున్న ప్రతి ఒక్కరు అందుకున్నట్లుగా వారు భావిస్తున్ననాని వక్కలంక శ్రీనివాసరావు అన్నారు .

# చికిత్స కోసం సీఐ ఆర్థిక సాయం



హయత్ నగర్ మేజర్ న్యూస్ : హయత్‌నగర్,మండల పరిధిలోని తొర్రూరు గ్రామం రాజీవ్‌గృహకల్పకు చెందిన వికలాంగుడైన పి.రాజయ్య తన కూతురు వైద్య చికిత్స కోసం బుధవారం హయత్‌నగర్‌పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఆర్థిక సాయం కోరాడు. దీంతో స్పందించిన సీఐ నాగరాజు గౌడ్ తనవంతుగా రూ.5,000ల ఆర్థిక సాయాన్ని అందించారు.

# జ్వరాలతో గర్భిణులు అప్రమత్తంగా ఉండాలి

• సొంత వైద్యం అస్సలు వద్దు.. దాంతో ముప్పు • ప్లేట్లెట్లు పడిపోతే హెమరేజ్ వచ్చే ప్రమాదం

• కామినేని ఆస్పత్రి గైనకాలజీ వైద్యుల సూచన




హైదరాబాద్, మేజర్ న్యూస్: వర్షాలు ఎక్కువగా పడుతుండడం, ఎక్కడపడితే అక్కడ నీళ్లు నిల్వ ఉండడంతో అనేక రకాల జ్వరాలు వ్యాపిస్తున్నాయని, వీటి విషయంలో గర్భిణులు మరింత అప్రమత్తంగా ఉండాలని నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి కన్సల్టెంట్, ఆబ్స్టెట్రిక్స్, గైనకాలజీ డాక్టర్ బి. మేనక సూచించారు. డాక్టర్ అర్చనా దినేష్ బిడ్ల, డాక్టర్ ఎ. ప్రసన్నలత, డాక్టర్ వాసవి లతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం నగరంలో డెంగ్యూ, చికన్ గున్యా, వైరల్ జ్వరాలు చాలా తీవ్రంగా ఉన్నాయి. వీటివల్ల సాధారణ ప్రజలతో పాటు గర్భిణులకు ఇంకా ఎక్కువ ఇబ్బందులు వస్తున్నాయి. ప్లేట్ లెట్లు తగ్గడం, కీళ్ల నొప్పులు, లంగ్ ఇన్ఫెక్షన్ వల్ల ఆయాసం రావడం, రక్తం గడ్డకట్టకుండా హెమరేజ్ ఏర్పడి షాక్లోకి వెళ్లి, చివరకు ఐసీయూలో చేరాల్సి వస్తోంది. చాలామందిలో ఆక్సిజన్ శాచ్యురేషన్ కూడా పడిపోతోంది. చికున్ గున్యాతో మోకాళ్ల నొప్పులు, నడవలేకపోవడం, రాషెస్ ఉంటున్నాయి. మలేరియా కూడా ఎక్కువగానే ఉంది.గర్భం దాల్చిన మొదటి మూడు నెలల్లో అయినా, ఐదో నెలలో ఉన్నా, లేదా ప్రసవానికి కొద్ది ముందుగా అయినా ఇలాంటి జ్వరాలు వస్తే..వెంటనే గైనకాలజిస్టును, ఇంటర్నల్ మెడిసిన్ నిపుణులు లేదా ఫిజిషియన్ను సంప్రదించాలి. వారు సూచించిన మందులు మాత్రమే వాడాలి తప్ప సొంతంగా మందులు అస్సలు వేసుకోకూడదు. కొంతమంది తెలిసి, తెలియక ఒళ్లు నొప్పులు తగ్గుతాయని ఎసి క్లోఫినాక్ లాంటి నొప్పి నివారణ మందులు వాడడం వల్ల వారిలో ప్లేట్లెట్లు పడిపోయి కండిషన్ సీరియస్ అవుతోంది. ఏ సమస్య వచ్చినా గర్భిణులు తప్పనిసరిగా వైద్యులను సంప్రదించి, వాళ్ల సలహా మేరకు మాత్రమే పారాసిటమాల్ లేదా యాంటీబయాటిక్స్ వాడాలి. సమస్య తీవ్రం అయిన తర్వాత అప్పుడు తీరిగ్గా ఆస్పత్రికి వస్తే.. తప్పనిసరిగా ఆస్పత్రిలో లేదా ఐసీయూలో చేరాల్సి వస్తుంది. తల్లీబిడ్డలకు ఇద్దరికీ సమస్య అవుతుంది. కొందరిలో అబార్షన్లు అయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. నివారణ ముఖ్యం: జ్వరాలు రాకుండా ఉండాలంటే పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి, నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. చేతులకు నూనె రాసుకోవడం, చేతులు, కాళ్లు పూర్తిగా కవర్ అయ్యే దుస్తులు వేసుకోవడం ముఖ్యం. దోమతెరలు ఉపయోగించాలి. ఇలాంటి ముందు జాగ్రత్తలు ముఖ్యం. ఎక్కువగా ద్రవాహారాలు తీసుకోవాలి. డీహైడ్రేషన్ ఉంటే నొప్పులు త్వరగా తగ్గవు. జాగ్రత్తలు తీసుకుంటే ప్రసవం సులభంగా అవుతుంది. సొంత మందులు వాడితే లేనిపోని సమస్యలు ఎదురవుతాయి. మొదటి మూడు నెలల్లో జ్వరాలు తీవ్రంగా వస్తే గర్భస్థ శిశువులకు కూడా సమస్యలు వస్తాయి, మరీ ఎక్కువైతే కడుపులో బిడ్డకు, తల్లికి ఇద్దరికి ప్రాణాపాయ పరిస్థితి రావచ్చు. అందువల్ల గర్భం దాల్చినవారు ప్రస్తుత సీజన్లో చాలా అప్రమత్తంగా ఉండాలి. ఏ చిన్న సమస్య వచ్చినా వైద్యులను సంప్రదించకుండా సొంత వైద్యంతో మందులు మాత్రం వాడకూడదు అని కామినేని ఆస్పత్రి వైద్యనిపుణులు వివరించారు.

## 27న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ ఘన సన్మానానికి తరలి రండి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ విజ్ఞప్తి.

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 6 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో ఈనెల 27న ఉద్యమకారులకు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, ఇతర నేతలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాం, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, విమలక్క, దిలీప్ కుమార్, వెన్నెల గద్దర్, తీన్మార్ మల్లన్న, సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



పాల్గొనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చాలని కోరారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు అశేషంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సన్మాన గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కొంతం వీరస్వామి ,బి ఇంద్ర కుమార్, జనిగ విష్ణువర్ధన్, కోశాధికారి కె నరేందర్ గౌడ్ ,కొంతం యాదిరెడ్డి, శ్యామల, జానకి రెడ్డి, దయానంద్, సురేందర్ యాదవ్, అనంతలక్ష్మి, వి పోచయ్య, రాంబాబు ముదిరాజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జలమండలిలో ఏడుగురికి కారుణ్య నియామకం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలిలో ఏడుగురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. బోర్డులో విధులు నిర్వర్తిస్తూ ఉండగానే మరణించిన ఏడుగురి ఉద్యోగుల కుటుంబ సభ్యులకు.. వారి వారి విద్యార్హతలు బట్టి, కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డి ఈ నియామక పత్రాలను బుధవారం వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ.. కష్టపడి పని చేసి బోర్డుకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

## ఇండోర్‌లో మేయర్,కార్పొరేటర్ల బృందం పర్యటన




మౌలాలి, మేజర్ న్యూస్: కార్పొరేటర్ల స్టడీ టూర్ లో భాగంగా బుధవారం మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి తో కలిసి ఇండోర్ లో పర్యటించారు.ఇండోర్ లలో పర్యటనకు వెళ్లిన మేయర్ ,కార్పొరేటర్లు బృాఎందం అక్కడ మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. పట్టణపారిశుద్ధ్యం, వివిధ అభివృాఎద్ధి పనుల అమలు తీరు తెన్నులు, అక్కడి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ఇండోర్ మేయర్ పియిష్ మిత్ర భార్గవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.




కాప్రా,మేజర్ న్యూస్..జిహెచ్ఎంసీ కార్పోరేటర్ల స్టడీ టూర్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మధ్యప్రదేశ్ ఇండోర్ ప్రాంతంలో మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పర్యటించారు. ఈ సందర్బంగా ఇండోర్ మేయర్ శ్రీభార్గవ్ తో కలిసి మున్సిపల్ కార్పోరేషన్ లో సమావేశం నిర్వహించారు. ఇండోర్ లో చెత్త సేకరణతో పాటు వారు అవలంబిస్తున్న పద్దతులు,విధానాలను చర్చించారు. ఇండోర్ నగరం స్వచ్చతలో ప్రథమ స్థానం నిలిచి ఏడు సార్లు జాతీయ అవార్డులను గెలుచుకున్న సందర్బంగా స్వచ్ఛత సాధించే అంశాలపై అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి,కార్పోరేటర్లు పాల్గోన్నారు.

## జలమండలి ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య శిబిరం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : జలమండలి ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఈ శిబిరాన్ని ఈడీ మయాంక్ మిట్టల్ ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హెల్త్ క్యాంపులో.. బీపీ, షుగర్, ఈసీజీ, బోన్ మినరల్ డెస్టినీ, ఆప్తమాలజీ స్క్రీనింగ్, డెంటల్, కొలెస్ట్రాల్ తదితర పరీక్షలు నిర్వహించారు. ప్రధాన కార్యాలయంలో పనిచేసే దాదాపు 200 మంది ఉద్యోగులు ఈ శిబిరంలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు.



# దృష్టి లోపంపై అలసత్వం తగదు

**- డీఆర్, డీఎంఈ, ఎన్ఏఎండీ వంటి రెటీనా పరిస్థితులతో ప్రమాదం - రెటీనా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి - 90 శాతం అంధత్వం నివారించదగినది**



హైదరాబాద్, మేజర్ న్యూస్: దృష్టి లోపంపై అలసత్వం తగదని ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, అనంత్ బాజాజ్ రెటినా ఇన్‌స్టిట్యూట్ నెట్‌వర్క్ డైరెక్టర్ డాక్టర్ రాజా నారాయణన్ తెలిపారు. ప్రపంచ రెటీనా దినోత్సవాన్ని పురస్కరించుకొని బంజారాహిల్స్ లోని పార్క్ హయత్లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎంఈ, ఎన్ఏఎండీ అనేవి దృష్టికి లోపాన్ని కలిగించే వ్యాధులు అన్నారు. వీటికి సరైన సమయంలో నిర్ధారణ, చికిత్స అవసరమన్నారు. సమయానికి గుర్తించడంతో ప్రత్యేకమైన ఇంజెక్షన్లతో చికిత్స చేసి చూపును కాపాడవచ్చన్నారు. కంటి చూపును కోల్పోతే అది రోగులకు మాత్రమే కాకుండా.. ఆయా కుటుంబాలకు తీవ్రమైన భావోద్వేగ, సామాజిక, ఆర్థిక భారాన్ని సృష్టిస్తుందని తెలిపారు. మందులు, పరికరాల్లో నూతన ఆవిష్కరణలతో డీఎంఈ, ఎన్ఏఎండీ వంటి రెటినల్ వ్యాధుల చికిత్సలో సవాళ్లను అధిగమించవచ్చన్నారు. 20 మిలియన్ల మంది ప్రజలు ఎన్ఏఎండీతో జీవిస్తున్నారన్నారు. ఇది 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో దృష్టి లోపానికి ప్రధాన కారణం అన్నారు. ప్రపంచంలోని అంధుల జనాభాలో 1/3వ వంతు భారతదేశంలో ఉందన్నారు. 11 మిలియన్ల పైగా రెటీనాతో ప్రభావితమయ్యారని తెలిపారు. 3.88 మిలియన్ల మంది డీఎంఈ, ఎన్ఏఎండీతో బాధపడుతున్నారని చెప్పారు. భారతదేశంలో అంధత్వానికి రెటీనా రుగ్మతలు 4.7 శాతం (2010) నుంచి 8 శాతానికి (2019) పెరిగిందన్నారు. 100 మిలియన్ల పైగా మధుమేహ వ్యాధిగ్రస్తులు, వృద్ధాప్య జనాభా ఉన్నందున.. భారతదేశంలో రెటీనా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ స్మిత్ కనూరి సంతమ్మ సెంటర్ ఫర్ విట్రియో డిసిజెస్ హెడ్ డాక్టర్ ముదిత్ త్యాగి మాట్లాడుతూ భారతదేశంలో రెటినల్ వ్యాధులు పదకొండు మిలియన్ల మేర ఉన్నాయన్నారు. అయితే, మౌలిక వసతులు, వైద్యుల కొరత ఉందన్నారు. ఈ సమస్యను ఎదుర్కోవడానికి వ్యవస్థాపక సవాళ్లను పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇది దృష్టిని కోల్పోయేలా చేస్తుందన్నారు. భారతదేశంలో అంధత్వానికి కారణమయ్యే రెటీనా రుగ్మతలు గత దశాబ్దంలో అధికంగా పెరుగుదల ఉందన్నారు. జనాభా పెరుగుతున్న కొద్దీ, వయసు పెరిగే కొద్దీ ఈ సంఖ్యలు పెరుగుతూనే ఉంటాయన్నారు. శిక్షణ పొందిన రెటీనా నిపుణుల కొరత ఉందన్నారు. భారతదేశంలో నేత్ర వైద్య నిపుణులు 80 శాతం మంది మాత్రమే రెటీనాలో ప్రత్యేకత కలిగి ఉన్నారన్నారు. అది కూడా టైర్ 1 నగరాల్లో మాత్రమే ఉన్నారని చెప్పారు. ప్రజలకు దృష్టి లోపంపై అవగాహన ఉండాలన్నారు.

## మంథన్ పాఠశాల విద్యార్థులు 'ప్రాజెక్ట్ గో కురిన్'తో పర్యావరణ పరిరక్షణ వైపు అడుగులు



హైదరాబాద్, మేజర్ న్యూస్: మంథన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు 'ప్రాజెక్ట్ గో కురిన్'తో పర్యావరణ పరిరక్షణ వైపు అడుగులు వేశారు. ఐఎస్పీ చేంజ్ మేకర్స్ ప్రోగ్రామ్‌లో భాగంగా 9వ తరగతి ఐజీసీఎస్ఈలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు పేపర్ రీసైక్లింగ్, సస్టైనబిలిటీపై దృష్టి సారించారు. పాఠశాలలో ఉన్న కాగితపు వ్యర్థాలను తగ్గించడంలో భాగంగా రీసైకిల్ ద్వారా వస్తువులుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా గౌలిదొడ్డిలో ఉన్న కేశవ్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల కోసం విరాళాల డ్రైవ్, వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థులు కాగితపు వ్యర్థాలు సేకరించి.. వాటిని ముక్కలు చేసి గుజ్జుగా మార్చారు. ఆ గుజ్జు తర్వాత కాగితంగా రూపాంతరం చెందింది. ఈ కాగితం బొమ్మలు, శిల్పాలు, అలంకార వస్తువులు తయారు చేయడానికి మూల పదార్థంగా పని చేసింది. ఈ బొమ్మలను కేశవ్ నగర్ పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ వర్క్‌షాప్లో పేపర్ రీసైక్లింగ్ కళను పిల్లలకు నేర్పించారు. 'పేపర్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం బాగుంది. చిన్న చిన్న విరాళాలు కూడా పర్యావరణానికి ఎలా ఉపయోగపడతాయో? తెలుసుకున్నాం. రీసైకిల్ చేసిన మెటీరియల్‌తో బొమ్మలు తయారు చేయడం, అంగన్‌వాడీ పిల్లలు వాటిని అందుకోవడం చూసిన ఆనందం మాటల్లో చెప్పలేను. ఇది మరింత బాధ్యతగా, స్పృహతో ఉండాలని మాకు నేర్పింది' అని ఈ ప్రాజెక్టులో పాల్గొన్న ఒక విద్యార్థి తెలిపారు.

ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్



సింగ్ మాట్లాడుతూ విద్యార్థుల అంకితభావం ప్రశంసనీయమన్నారు. సృజనాత్మకత, పర్యావరణంపై బాధ్యతను ప్రోత్సహించే అర్థవంతమైన ప్రాజెక్ట్‌లను మా విద్యార్థులు చేపట్టడం ఆనందదాయకం అన్నారు. 'ప్రాజెక్ట్ గో కురిన్' కింద విద్యార్థులు చేసిన ఈ పని సానుకూల మార్పును సృష్టిస్తుం దనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. పచ్చదనం, స్థిరమైన ప్రపంచానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## దేశంలోనే మొదటి ఇంటిలిజెంట్ సి వి డబ్ల్యూ ఎం జి విండ్సర్ కారు ఆవిష్కరణ

**-తెలంగాణలోని ఆటోమొబైల్ ఔత్సాహికులు కోసం ప్రారంభించిన ఏ ఎస్ డబ్ల్యూ ఎం డి మోటార్ ఇండియా -అద్భుతమైన ఇండస్ట్రీ సెగ్మెంట్ పెస్ట్ ఫీచర్లు - మొదటి యజమానికి జీవితకాల బ్యాటరీ వాడండి - ఒక్క చార్జీపై 340 కిమీ**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఐ ఎస్ డబ్ల్యూ ఎం జి మోటార్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వినియోగదారుల కోసల రూ. 13,49,800 (ఎక్స్ షోరూమ్ )తో ప్రారంభమయ్యే ఎం జి విండ్సరను విడుదల చేసింది. ఎల్బీనగర్ లోని పి పి ఎస్ మోబార్ పోరూమ్ వేదికగా బుధవారం ఈ మోడలను ఆవిష్కరించింది. భారతదేశపు మొదటి ఇంటెలిజెంట్ సి బి వి సెడాన్ సౌలభ్యాన్ని, ఎస్ యు వి యొక్క విస్తీర్ణాన్ని సమ్మిళితం చేసి వినియోగదారులకు విలాసమంతమైన బిజినెస్ క్లాస అనుభవా అందిస్తుంది. ఎం జి మోటార్ పి పి5 మోటార్స్ అధికారుల సమకంలో జాతీయ దక్షిణాసియా టిబుల్ తన్నిప్ ఛాంపియన్ సైనా జైస్వాటి ఈ సరికొత్త వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్యూచరిస్టిక్ ఏరోడైనమిక్ డిజైన్, విశాలమైన లగ్జర్ ఇంటీరియర్స్. అధునాతన భద్రత వ్యవస్థ, స్మార్ట్ కనెక్టివిటీ, సౌకర్యవంతమైన డ్రైవింగ్ తదితర హైటిక్ ఫీచర్లతో ఈ జి యు వి మాడల్ రూపొందించడబడిందన్నారు. అంతేకాకుండా అదనంగా మొదటి యజమానికి బ్యాటరీపై జీవితకాల వారంటీ, మూడు సంవత్సరాల తర్వాత 60% బైబ్యాక్ హామ్ కంపెనీ సౌలభ్యం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా జే ఎస్ డబ్ల్యూ ఎం జి మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సతిందర్ సింగ్ బజార్ మాట్లాడుతూ. ఎం జి విండ్సర్ ఆకర్షణీయమైన ప్యాకేజింగ్, అనువైన ధరలతో వినియోగదారులను ఈవీ (ఎలక్ట్రికి నావానాలు) జీవనశైలికి అప్గ్రేడ్ అవ్వడానికి ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇది ఎలక్ట్రిక్ వాహనాలను స్వీకరించడానికి మరింత సమర్థవంతమైన కస్టమర్లకు మద్దతునిస్తుందని పర్యావరణహితమైన దేవిష్యత్తుకు అద్భుతమైన మార్గాన్ని బాటలు వేస్తుందన్నారు. అనంతరం పి పి ఎస్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వ మాట్లాడుతూ.., "సిడాన్ సౌలభ్యం, ఎస్ యు వి విస్తీర్ణాన్ని సమ్మిళితం చేసిన దేశంలోని మొదటి ఇంటెలిజెంట్ సి యు వి ఎం జి విండ్సర్ కారునును విడుదల చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నాడు.

# గృహ రుణాలపై దృష్టి సారించాం

**- పైసాబజార్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో నవీన్ కుక్రేజా**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : గృహ రుణాలపై గట్టిగా దృష్టి పెట్టామని పైసాబజార్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో నవీన్ కుక్రేజా తెలిపారు. ఈ రుణాల పంపిణీలో యాభై శాతం వాటా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. గృహ రుణాలు, ఇతర సురక్షిత రుణ ఉత్పత్తులను స్కేలింగ్ చేయడంపై దృష్టి సారించామన్నారు. గృహ రుణాలు, ఆస్తిపై రుణం గత ఆర్థిక సంవత్సరం వరకు పైసాబజార్ ద్వారా 13 నుంచి 15 శాతం అందించామని తెలిపారు. పైసాబజార్ అంతర్గత అంచనాల ప్రకారం.. గృహ రుణాలు, ఆస్తిపై రుణాలు భారీ మార్కెట్‌ను కలిగి ఉన్నాయన్నారు. వార్షిక ప్రాతిపదికన దాదాపు రూ.14 లక్షల కోట్లు పంపిణీ చేయబడతున్నాయని తెలిపారు. భారతదేశం వినియోగదారుల క్రెడిట్ మార్కెట్ దీర్ఘకాలిక వృద్ధికి అనుకూలంగా ఉన్నాయన్నారు. అసురక్షిత క్రెడిట్ మా వృద్ధికి వెన్నెముకగా కొనసాగుతుందన్నారు. సురక్షిత రుణాలను, ముఖ్యంగా గృహ రుణాలను మరింత లోతుగా స్కేల్ చేయడానికి ఉన్న పెద్ద అవకాశంగా గుర్తించామని తెలిపారు. గృహ రుణాలు ఒక కేటగిరీగా ఎక్కువగా ఆఫ్‌లైన్‌లో నడిచేవి కాబట్టి మా దృష్టి ఎక్కువగా పంపిణీ సామర్థ్యాలను పెంపొందించడంపైనే ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సెక్యూర్డ్ లోన్స్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సాహిల్ అరోరా మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో వినియోగదారుల కోసం ఎండ్-టు-ఎండ్ సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వినియోగదారులు ఉన్న చోట మా ఉనికిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మా వృద్ధి వ్యూహంలో కీలకమైన భాగం బ్యాంకులు, హెచ్ఎఫ్సీలతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం అన్నారు. హోమ్ లోన్, ప్రాపర్టీపై లోన్ ఎక్కువగా ఆఫ్‌లైన్ వ్యాపారాలుగా కొనసాగుతున్నాయని, రాబోయే రెండేళ్లలో ఈ ప్రక్రియలోని కొన్ని భాగాలను డిజిటలైజ్ చేయడానికి భాగస్వాములతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు.

## హెూమియోపతిలో ' హీలింగ్ ఏంజెల్ డా.ఎన్.ఎం.జయసూర్య

**డా.జి.దుర్గాప్రసాద్ రావు ,**

**హైదరాబాద్**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : డా.ఎన్.ఎం. జయసూర్య , ఎండి, ప్రఖ్యాత హెూమియో వైద్యుడే కాకుండా – ఆర్థిక, రాజకీయ,పాత్రికేయ, సోషలిస్ట్ , కార్మిక నాయకుడిగా సమాజ సేవ లో పరిపూర్ణత కలిగిన మహెూన్నత వ్యక్తి. మెదక్ నుండి మొదటి లోక్‌సభలో పార్లమెంటే రియన్ గా, హెూమియోపతి వైద్యానికి మొదట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తరువాత దేశవ్యాప్తంగా అధికారిక గుర్తింపు తేవడంలో భారత ప్రభుత్వాన్ని ప్రభావితం చేసిన ప్రముఖుల్లో డా. జయసూర్య ఒకరు.



అతను గొప్ప దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి. రాజకీయాల పట్ల అపారమైన ఆసక్తిని , అవకాశాలను కలిగి ఉన్నప్పటికీ, అనారోగ్యంతో ఉన్న మానవాళి కి సేవలందించే కర్తవ్యం అతని ముందున్నందున వైద్య సేవనే ఎంచుకున్నాడు. అల్లోపతి ఎండి (పాథాలజి) లో నిష్ణాతుడైనప్పటికీ , హెూమియో వైద్య సిద్ధాంతాలకు బద్ధుడై ఎన్నో హెూప్ లెస్ కేసులను నయం చేశాడు. అంతిమ పిలుపు ! 'మృత్యువు రోగి తలుపు తట్టినప్పుడు, తెలివైన వైద్యుడు కూడా మూరు?డు అవుతాడు' అనే సామెత డా. జయసూర్య విషయంలో నిజమైంది. అతని కాలుపై ఉన్న కురుపును హరించడానికి కోత పెట్టి చికిత్స అందించిన వైద్యుల అనాలోచిత నిర్ణయం అతని జీవితాన్ని ముగించింది. చివరగా అతను తన పెదవులపై ' ఎకోనైట్ ' అనే పదాలతో మరణించడం , మరణావస్థలో కూడా హెూమియోపతి పై అతనికున్న విశ్వాసాన్ని తెలియజేస్తుంది.

నివాళి : డా.జయసూర్య హెూమియోపతి మెటీరియా మెడికా లో పండితుడు. ఎంతో మంది హెూమియో వైద్యులకు శిక్షణ ఇచ్చాడు. హెూమియోపతిలో అతనికి రాక్ లాంటి విశ్వాసం ఉండేది. 26 సెప్టెంబర్ , ' డా. జయసూర్య జన్మదినోత్సవం' సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన జయంతి స్మారక ఉపన్యాసాన్ని 29 న ( ఆదివారం) సాయంత్రం 4:30 గంటలకు, హెచ్ఎంఏటీ , జూపల్లి బాలమ్మ ఆడిటోరియం, స్ట్రీట్ నెంబర్ 1, హిమాయత్ నగర్ లో నిర్వహిస్తున్నట్లు హెచ్.ఎం.ఎ .టి అధ్యక్షుడు డా.కె. గోపాలకృష్ణ , ప్రధాన కార్యదర్శి , డా. జి. దుర్గాప్రసాద్ రావు తెలియజేసారు. డా. జయసూర్య వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవడమే కాకుండా ఆయన ఆశ యాలకు అనుగుణంగా వైద్య సేవలు అందించడమే ఆ గొప్ప ఆత్మకు మనం అర్పించే నిజమైన నివాళి అని నిర్వాహకులు తెలిపారు !



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. శేరిలిం గంపల్లి నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ ,వివేకానంద నగర్ డివిజన్ లకు చెందిన బాధితులు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు న్నారు.మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మాదాపూర్ డివిజన్ ఆదిత్య నగర్ కాలనీ కి చెందిన మహమ్మద్ హుస్సేన్ కు రూ.1 లక్ష 50 వేలు మంజూరయ్యాయి.అదేవిధంగా వివేకానంద్ నగర్ డివిజన్ సుమిత్ర నగర్ కాలనీ కి చెందిన లక్ష్మీకి రూ.లక్ష 25 వేలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ నివాసంలో ఆయన చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు శేరిలింగంపల్లి జోన్ సెక్రెటరీ సి.శోభన్,కాంగ్రెస్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి సిఎంఆర్ఎఫ్ చెక్కు, ఎల్ఓసి పత్రాలను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,నిరుపేదలకు అండగా ఉంటూ కార్పొరేట్ వైద్యం కోసం చెక్కులను మంజూరు చేసి వారికి భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోన్ సెక్రెటరీ సి.శోభన్,కాంగ్రెస్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,అల్లం మహేష్, మల్లయ్య,విమల ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# రిల్స్ కోసం బైక్‌తో విన్యాసాలు ప్రాణాంతకం

## రోడ్డు భద్రతపై హిమాయత్ నగర్‌లోని అవినాష్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని, రీల్స్ కోసం బైక్ తో విన్యాసాలు ప్రాణాంతకమని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఎసిపి జి శంకర్ రాజు అన్నారు. హైదరాబాద్ కమీషనర్ సి.వి. ఆనంద్ మరియు ట్రాఫిక్ అడిషనల్ సి.పి విశ్వ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు బుధవారం హిమాయత్ నగర్ లోని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్కు చెందిన దాదాపు 200 మంది విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఏసీబీ శంకర్ రాజు మాట్లాడుతూ... హైదరాబాద్లోని ఐటీ కారిడార్తోపాటు హుస్సేన్సాగర్ పరిసర ప్రాంతాల్లో రద్దీగా ఉండే రోడ్లపై మరియు ఔటర్ రింగ్ రోడ్డుపై యువకులు బైక్ విన్యాసాలు చేస్తున్నారు. ఈ విన్యాసాలు ఇతర రహదారి వినియోగదారులకు ప్రమాదకరంగా ఉంటాయి మరియు శబ్ద కాలుష్యానికి కారణమవుతాయి. ఇన్స్టాగ్రామ్ రీల్స్ కోసం యువత స్పోర్ట్స్ బైక్స్ విన్యాసాలు చేస్తున్నారు, ఇది చాలా ప్రమాదకరం. ఎంతో మంది యువత బైక్ విన్యాసాలతో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు అని పేర్కొన్నారు. ఎవరైనా ఏదైనా వాహనాన్ని ఏదైనా పబ్లిక్ మార్గంలో రాష్ నిర్లక్ష్యంగా డ్రైవ్ చేసి మానవ ప్రాణానికి హాని కలిగించడం, లేదా మరేదైనా వ్యక్తికి గాయం లేదా గాయం కలిగించే అవకాశం ఉన్నందున సెక్షన్ 281 బి ఎన్ ఎస్ తో పాటు 177 (నేరాల శిక్షకు సాధారణ నిబంధన) ఎం వి చట్టం కింద కూడా కేసు నమోదు చేస్తారు. దీనికి ఆరు నెలల జైలు మరియు 1000 జరిమానా లేదా రెండు ఉంటాయి అని తెలిపారు. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడూ ప్రమాదకరమే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సావిత్రి, ఓ ఎస్ డి. కపిల్, హెచ్.ఓ.డి. దీప వారి సిబ్బంది మరియు వెంకట ప్రసాద్ హెచ్. జి. అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మూసీ నిర్వాసిత కుటుంబాలకు

# డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు

- బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాన కిషోర్ క్షేత్ర సర్వే నివేదిక ఆధారంగా ఇండ్ల కేటాయింపు

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ అభివృద్ధి లో భాగంగా నిర్వాసితులయ్యే సుమారు 15 వేల కుటుంబాలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.మూసీ రివర్ బెడ్ , దాని బఫర్ జోన్లకు సంబంధించి క్షేత్రస్థాయి సర్వే నిర్వహించామని, రెండు బఫర్ జోన్లలో సుమారుగా 15,000 గృహాలను గుర్తించామని మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాన కిషోర్ ప్రభుత్వానికి నివేదించారు.మూసి నదీ గర్భం, దాని బఫర్ జోన్లోని నివాస యూనిట్లలో నివసించే చాలా కుటుంబాల ప్రజలు ఆర్థికంగా పేదలు కాబట్టి, ఈ కుటుంబాలకు సంబంధిత జిల్లా కలెక్టర్ల ద్వారా మానవతా ప్రాతిపదికన జిహెచ్ఎంసి ప్రాంతంలో 2 బిహెచ్కె కేటాయించాలని మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాన కిషోర్ ప్రభుత్వానికి నివేదించారు. స్పందించిన ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయిస్తూ ఈ రోజు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ రివర్ బెడ్ (నదీ గర్భం), బఫర్ జోన్ లో ఉన్న నిర్మాణాల కు పునరావాసం కల్పించేందుకు వీటిని ఉపయోగిస్తారు.



## అబిడ్స్ తాజ్ మహల్ హోటల్ యాజమాన్యానికి షోకాజు నోటీసులు జారీ







హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): అబిడ్స్ రోడ్ లోని డోర్ నెం. 4-1-999 లో గల తాజ్ మహల్ హోట ల్ (/ సుందర్ రావు హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క యూనిట్)లో పప్పులో పురుగు కనిపించడం గురించి సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో, ఈ నెల 24న అట్టి హోటల్ లో జిహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టి అధికారులు తనిఖీలు నిర్వహించారని హెల్త్ అడిషనల్ కమిషనర్ పంకజ తెలిపారు. తనిఖీలో భాగంగా అట్టి హోటల్ లో సరైన పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని, ఆహార పదార్థాలకు సంబంధించిన ఐటమ్స్ పై లేబుల్స్ లేకపోవడం, నిల్వ చేసే ప్రదేశంలో బొద్దింకలు ఉండటం వంటి అనేక లోపాలు ఆహార భద్రత అధికారులు గమనించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వహకులకు సంజాయిషి కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. సంజాయిషి అందిన పిమ్మట తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

## ఆలాస్కా చౌరస్తా-బోయిగూడ కమాన్ చౌరస్తా వద్ద

# ట్రాఫిక్ ఫ్రీకోసం స్పెషల్ డ్రైవ్

**ఫుట్‌పాత్‌లను ఆక్రమించినవారిపై రోప్ ఫుట్‌పాత్‌ను ఝుళిపించిన గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి. బాలాజీ**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోషామహల్ ఆలస్కా చౌరస్తానుంచి బోయిగూడ కమాన్ ప్రధాన రోడ్డు ఇరుకుగా కావడం...ఫుట్‌పాత్ రోడ్లను వ్యాపారస్థులు ఆక్రమించుకోవడం....దీంతో నిత్యం ఈ మార్గంలో పాదచారులు, ద్విచక్రవాహనారులు రాకపోకలు కొనసాగించడంలో పడరానిపాట్లు పడుతున్నారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న గోషామహల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ దరావత్ బాలాజీ గోషామహల్ మాలకుంటలోని ఆలస్కా చౌరస్తానుంచి బోయిగూడ కమాన్ చౌరస్తావరకు ట్రాఫిక్ ఎస్.ఐ.లు రామారావు,ఏ.చెన్నయ్య,ట్రాఫిక్ పోలీసులతోకల్సి బుధవారం ప్రత్యేకంగా "రోప్ ఫుట్‌పాత్"కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ దరావత్ బాలాజీ ప్రత్యేకంగా ఈ రోడ్డుకు ఇరువైపునగల ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకున్న వ్యాపారులపై కేసులు నమోదు చేసి, ఈ మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగిచేందుకు తనవంతు ట్రాఫిక్ పోలీసులు కృషి చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ 39 బి సెక్షన్‌కింద ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకున్న 54మంది వ్యాపారులమీద,నో పార్కింగ్ స్థలాల్లో వాహనాలను పార్కింగ్ చేసిన 70 మందిమీద,39బి సెక్షన్‌కింద 50 మందిమీద కేసులు నమోదు చేయడం జరిగిందని, ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకున్న వారిమీద మరోసారికూడ చర్యలు చేపడతామన్నారు. ఈ ప్రధాన రోడ్డులో ప్రతి రోజు ఈ రోప్ ఫుట్‌పాత్‌ల కార్యక్రమాన్ని కొనసాగిస్తామని, ఈ ప్రధాన రోడ్డుమార్గం ఇరుకుగా ఉండడంవల్ల నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నందున, వ్యాపారులుకూడ మానవతా దృక్పథంతో స్పందించి,ఫుట్‌పాత్‌లను ఆక్రమించకుండ,వాహనాలను పార్కింగ్ చేయవద్దని వారిని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ దరావత్ బాలాజీ వ్యాపారులను విజప్తి చేశారు.

## బాధ్యతాయుతంగా సమన్వయంతో పనిచేయడంవల్ల బోనాలు -

# గణేష్ నిమజ్జనం-మిలాద్ ఉన్ నబీ పండుగలు విజయవంతం

### రాష్ట్ర ప్రభుత్వం వైద్య-విద్య రంగాలకు అధిక ప్రాధాన్యత- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః బోనాలు,గణేష్ పండుగ-నిమజ్జనం,మిలాద్ ఉన్ నబీ పండుగలు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో, బాధ్యతాయు తంగా కష్టపడి పనిచేయడంతో ఈ పండుగలన్ని విజయవంతంగా నిర్వహిం చినందువల్ల,రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని రాష్ట్ర రవాణా,బి.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం మాసబ్‌ట్యాంక్‌లోని గోల్కొండ హోటల్‌లో ఏర్పాటు చేసిన బోనాలు-గణేష్ ఉత్సవాలు-మిలాద్ ఉన్ నబీ పండుగలు సక్సెస్ మీట్-2024 కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహించిన పండుగలను సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా కష్టపడి ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పండుగలను విజయవంతంగా నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు,ప్రతిష్టలను తీసుకువచ్చినందుకు అధికారులను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండా పోలీస్ సిబ్బంది కృషి చేశారని,రాబోయే కాలంలో కూడా ఇలాగే అందరు సమిష్టి బాధ్యతగా భావించి హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య,విద్య రంగాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని, పేదలకు నాణ్యమైన విద్యను అందించేందుకు మౌళిక సదుపాయాలు కల్పించిందని,ప్రభుత్వ పాఠశాలలకు ఏలక్ట్రిసిటీ,వాటర్ ఉచితంగా అందిస్తుంద న్నారు. మూసీ పరివాహక ప్రాంతంను పర్యాటకంగా అభివృద్ధి పరిచేందుకు మూసి పరివాహక ప్రాజెక్టుకోసం ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ఏవరికికకూడా నష్టం జరుగకుండా పునరావాసం,ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా బోనాలు,గణేష్ ఉత్సవాలు,మిలాద్ ఉన్ నబీ ఉత్సవాల్లో కష్టపడి పనిచేసిన అధికారులకు శాలువాకప్పి మెమోంటోలను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అడిషనల్ సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,ట్రాఫిక్ అదనపు సి.పి. పి. విశ్వ ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ వెంక టాచారి, దేవాదాయ శాఖ తరపున రీజినల్ జాయింట్ కమీషనర్ రామకృష్ణ,డిప్యూటీ కమీషనర్ కృష్ణ ప్రసాద్,అసిస్టెంట్ కమీషనర్ ఏ. బాలాజీ,టెంపుల్ ఏగ్జిక్యూటీవ్ ఆఫీసర్లు మనోహర్‌రెడ్డి,మహేందర్ గౌడ్,సా ంబశివరావు,కోవెల శ్రీనివాస్‌రాజు,కృష్ణ,ఇన్‌స్పెక్టర్లు బి. సురేఖ,కె. సురేందర్,ఏ. కిరన్‌కుమార్‌తోపాటు పలువురు పోలీస్ శాఖ తరపున సౌత్ వెస్ట్ డి.సి.పి. జి. చంద్రమోహన్,పలువురు ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్‌దయాల్ సేవలు మరువలేనివి

### భిక్షపతి యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పండిట్ దీన్దయాల్ సేవలు మరువలేనివని బిక్షపతి యాదవ్ అన్నారు. బుధవారం నిజాంపేట్ లోని హనుమాన్ టెంపుల్ వద్ద పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ హైందవ సిద్ధాంతకర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ స్వయం సేవకుడిగా చేరి అంచలంచెలుగా ఎదిగి 1967 జన సంఘ అధ్యక్ష పదవి చేపట్టారని అలాగే ఆర్.ఎస్.ఎస్ వారపత్రిక పాంచజన్య లక్నో దినపత్రిక స్వదేశ్ లకు సంపాదకీయులుగా వ్యవహరించారని అన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్రం సిద్ధాంతానికి వునాదిగా చెప్పబడే ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించి భారతీయ జనసంఘ్కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించిన గొప్ప వ్యక్తి అని, భారతీయ జనతా పార్టీ ఈరోజు ఇలా ఉంది అంటే డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీతో పాటుగా దీనదయాళ్ ప్రతిపాదించిన సిద్ధాంతాలే కారణమని అతని ఆశయాలను సాధించడంలో అందరం పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ శిల్పారెడ్డి, జిల్లా ఓబిసి కార్యదర్శి రవి యాదవ్, ఇంటలెక్చువల్ కన్వీనర్ అప్పారావు, ఓబీసీ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ కూనా ప్రసాద్, ఓసి సెల్ కన్వీనర్ సురేష్, సీనియర్ నాయకులు రాము, ప్రకాష్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మల్లేపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ.లో 5వ విడత వాక్ ఇన్ అడ్మిషన్స్ అండ్ అప్లికేషన్‌కు ఆహ్వానం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మల్లేపల్లిలోని ప్రభుత్వ ఐ.టి.ఐ.లోగల ఆధునాతన సాంకేతిక సెంటరీలనందు 5వ విడత వాక్ ఇన్ ఆడ్మిషన్స్‌లకు ఈనెల 25వ తేదినుంచి 28వ తేదివరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ,తమ కళాశాలలో ప్రవేశంకు అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పుష్పాల జ్యోతిరాణి తెలిపారు. బుధవారం దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆమె తన కార్యాలయంలో లాంఛనంగా ఆవిష్కరించారు. ఉపాధి,శిక్షణ శాఖ డైరెక్టర్ హిమలిజాద్ ఉత్తర్వుల మేరకు,ప్రాంతీయ ఉప సంచాలకులు కె. రాజ, సహాయ సంచాలకులు డి.శ్రీధర్‌ల పర్యవేక్షణ అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. తమ కళాశాలలో నూతనంగా నాలుగు కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారులు ఎం.బి. కృష్ణా యాదవ్,శ్రీనివాస్, స్వప్నతోపాటు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





ఆల్వాల్ మచ్చబోల్లాసరం డివిజన్ లో పండిత్ దీన్ దయాళ్ జన్మదిన వారోత్సవాలా సందర్భంగా ఆల్వాల్ మచ్చ బొల్లారం బీజేపీ నాయకులు బుధవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..

## ఉద్యోగుల అంతర్ రాష్ట్ర బదిలీలను త్వరగా చే పట్టేందుకు చొరవ తీసుకోవాలంటూ ముజీబ్‌హుస్సేనీకి వినతిపత్రం అందజేత



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ఉద్యోగుల అంతర్‌రాష్ట్ర బదిలీలు త్వరగా చేపట్టేలా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను కోరాలంటూ బుధవారం టి.ఎన్.జి.ఓస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ(ముజీబ్)కి ఉద్యోగులుకల్సి వినతిపత్రం అందజేశారు. నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ముజీబ్‌హుస్సేనీనికల్సి విన్నవించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరు రాష్ట్రాల ఉద్యోగుల అంతర్ రాష్ట్ర బదిలీలకు అంగీకరించాయని,తెలంగాణ ఉద్యోగులు తెలంగాణకు వస్తారని,ఆంధ్ర ప్రాంత ఉద్యోగులు వారి రాష్ట్రానికి వెళ్ళుతారని,ఏవ్వరుకూడా ఆందోళన చెందకూడదని ఆయన చెప్పారు.



కాప్రా,మేజర్ న్యూస్..విజయవాడ వరద భాధితులకు ఆర్ఎస్ స్టీల్ సిండికేట్ ఎండి బాలమురళీకృాఎష్ణ,పోప్రైటర్ పొనూరి రోహిత్,ఈసీఐఎల్ చౌరస్తాలోని సోలీస్ ఐ ఆసుపత్రి చైర్మన్ నందనం పాటి రామాంజనేయులు,గుంటూరు సంగడికుంట శ్రీగోల్ల ఆంజనేయస్వామి ట్రస్ట్ అధ్వర్యంలో విజయవాడ రాజరాజేశ్వరి పేటలో దుస్తులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా వరద భాదితులకు ఐదు లక్షల రూపాయల విలువ చేసే మహిళలకు చీరలు,పురుషులకు టవళ్లు,లుంగీలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు కు చెందిన నందనం పాటి రాము మిత్ర బృాఎందం సభ్యులు పుల్లారావు,మద్దాల కామేశ్వరరావు,సీతారాంగుప్త,కిషోర్,పురుషోత్తం,రఘు తదితరులు పాల్గోన్నారు.

# నార్సింగ్ ఓమ్ కన్వెన్షన్‌లో అక్టోబర్ 4 నుండి 6 వరకు 'రంగ్ రాత్రి' అతిపెద్ద దాండియా,బతుకమ్మ నైట్స్

### సందడి చేయనున్న సినీనటి శ్రీముఖి మోర్ సెలెబ్రెటీస్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆరం ఈవెంట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 4 నుండి 6 వరకు నార్సింగ్ ఓమ్ కన్వెన్షన్ లో 'రంగ్ రాత్ర' పేరుతో హైదరాబాద్ లోనే అతిపెద్ద దాండియా నైట్స్... నిర్వహిస్తున్నటు ఈవెంట్ నిర్వహకులు ఆరమ్ సిఈ.ఓ కవితా శెట్టి తెలిపారు.బుధవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈవెంట్ కి సంబంధించిన బ్రోచర్ సినీ హీరో భరత్ వాజ్, డి జె పీయూష్ బజాజ్, కవితా శెట్టి, స్వప్న రెడ్డి, ప్రీతి మరియు వెంకట్ కలిసి ఈవెంట్ టీజర్ మరియు పోస్టర్ ను విడుదల చేశారు.నిర్వహకులు కవితా శెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ లోనే అతిపెద్ద దండియా ఈవెంట్ మూడు రోజులు చేస్తున్నాము. ఈసారి మేము అక్టోబర్ 5న సినీ నటి శ్రీముఖీ కలిసి అతి పెద్ద బతుకమ్మ మరి యు లైవ్ మ్యూజిక్, లైవ్ డి జె, పంజాబీ డోల్, గేమ్ జోన్ గుజరాతి సింగెర్స్ మరియు లైవ్ ఢోల్, అంతేంటిక్ ఫుడ్ కౌంటర్స్, లైవ్ సింగెర్స్ మరియు విభిన్న రకాల థీమ్లతో ఈవెంట్ నిర్వహిస్తున్నము అయితే ఈ సారి మాత్రం రెట్టింపు హుషారుతో జరగనున్నాయని తెలిపారు.



## మూసి పరివాహక అర్హులైన పేదలకు పునరావాసం కల్పించేందుకు వివరాలు సేకరించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మూసి ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టినందున మూసి పరివాహక ప్రాంతంలోని అర్హులైన పేదలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించేందుకు తగిన వివరాలను సేకరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మండల తహసిల్దార్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు,ఆర్డీవోలు,తహసిల్దార్లు,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు,సర్వేయర్లు తదితరులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసి ప్రక్షాళనకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టినందున మూసి పరివాహక ప్రాంతంలో,నివసిస్తున్న అర్హులైన పేదలందరికి సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డిగారి ఆదేశాలమేరకు పునరావాసం కల్పించేందుకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించేందుకు మూసి పరివాహక ప్రాంతంలోని పేదల వివరాలను పకడ్బందిగా సేకరించేందుకు 16 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బృందాల్లో మండల తహసిల్దార్లు,ఆర్.ఐ.లు,సర్వేయర్లు, జి.హెచ్.ఎం.సి.,పోలీస్,ఆఫీస్ సబ్ ఆర్డినేట్‌లు ఉంటారని ఆయన చెప్పారు. ఒక్కొక్క బృందం మూసి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న 75 గృహాలను సందర్శించి, ఇండ్ల యాజమాని,కిరాయిదారి ఆధార్ కార్డు,వయస్సు,కులం ,ఫిజికల్ హ్యాండిక్యాప్,ఇతర వివరాలను సేకరించాలని ఆయన పేర్కొన్నారు. సర్వేను ప్రశాంతంగా జరగాలని,ప్రతి బృందాలకు పర్యవేక్షణ అధికారిగా ఒక డిప్యూటీ కలెక్టర్‌ను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి,హైదరాబాద్ డివిజన్ ఆర్.డి.ఓ. మహిపాల్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు,తహసిల్దార్లు,ఆర్.ఐ.లు,ఆఫీస్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డీపీఎం స్వర్ణలత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 25) ః పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీపీఎం స్వర్ణలత అన్నారు. చేవెళ్ల మండల మహిళా సమాఖ్య భవనంలో ఈసీ సమావేశం నిర్వహించారు. స్వచ్ఛత హిసేవా-2024 పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించి ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే రోగాలబారిన పడుతారని తెలిపారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ సంధ్య, ఫీల్డ్ ఆఫీసర్ శ్వేత, ఏపీఎం శోభారాణి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పుష్పలత, డీఎంజీ, సీసీలు, ఆపరేటర్, అకౌంటెంట్, ఆయా గ్రామాల సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మండల ఇంచార్జి ఎమ్ఈఓ గాయత్రిదేవి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 25) : మండల పరిధిలోని ముట్పూర్‌జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న జిఎచ్ఎమ్ గాయత్రి బుదవారం కొందుర్గు మండల విద్యాధికారి ఇంచార్జిగా బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ... అందరికి అందుబాటులో ఉండి విద్యాభివృద్దికి కృషి చేస్తానని అన్నారు. మండల పరిధిలోని ఉన్న వివిద పాఠశాలలో సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కారం చేస్తానని అన్నారు.

## ఘనంగా తెలంగాణ దళిత ఉద్యమాల దిక్సూచి బోగే రాజారామ్ 4వ వర్ధంతి






ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్, అంబెడ్కర్ నగర్ కాలనీ, జ్యోతి రావు తెలంగాణ దళిత ఉద్యమాలకు దిక్సూచి అయిన బోగే రాజారం 4వ వర్ధంతిని పురస్కరించుకొని, ఆల్వాల్ అంబెడ్కర్ నగర్ కాలనీ జ్యోతి రావు పూలే, అంబెడ్కర్ విగ్రహ కూడలి వద్ద అణగారిన ప్రజల హక్కుల పోరాటం సమితి, గద్దర్ అభిమాన సంఘా అధ్యక్షులు సి. ఎల్ యాదగిరి తదితరులు బుధవారం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ దళిత ఉద్యమ నాయకులు,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, మాజీ ప్రధాన కార్య దర్శి,దళిత,బహుజన ఉద్యమ నాయ కులు,ఉద్యమ సహచరులు,పూర్వపు ఆంధ్ర ప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భోగే రాజారామ్ భౌతికంగా దూరమై నాలుగు సంవత్సరాలు గడిచిందని వారిని గుర్తు చేసుకుందామని అన్నారు. మంథని మండలం గుంజ పడగ గ్రామానికి చెంది న భోగే రాజారాం అనేక దళిత బహుజ న అణగారిన ప్రజల ఉద్యమాల్లో కీలక పాత్రను పోషించారన్నారు. దళిత సమస్యల పరిష్కారంలో బాధితులకు అండగా నిలిచారని,, అనేక సంఘాలతో,ప్రజలతో సత్ సంబంధాలు కలిగిన నాయకుడు, రాష్ట్ర స్థాయికి ఎదిగిన బోగే రాజారాం అనారోగ్య కారణంగా మ్యా ఎత్త్యువాత పడి మన నుండి భౌతికంగా వెళ్లిపోయి(4 ) నాలుగు సంవత్సరాలు గడిచిందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఆల్వాల్ చెందినమిత్రులు,కే.డి.రమేశ్,జీ.రాజయ్యబి.రంగారెడ్డి, బంటు వెంకటేష్, డోలాక్ విజయ్, వరంగల్ గద్దర్ సాంబ న్న,నల్లమల్ల మురళి, సి. యల్.క్రిష్ణ, తదితరులు హజరైనారు.

## ఆమనగల్లు నూతన ఎంఇఓగా పగిడిపాల పాండు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 25): ఆమనగల్లు మండల నూతన విద్యాధికారిగా పగిడిపాల పాండు బుధవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా, నోడల్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న ఈయనను మండల విద్యాధికారిగా పదోన్నతి కల్పిస్తూ విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు వెలువరించినట్లు నూతన ఎంఇఓ తెలిపారు. ఈ మేరకు ఆమనగల్లు ఎంఇఓగా బాధ్యతలు నిర్వర్తించిన సర్దార్‌నాయక్ నుండి పగిడిపాల పాండు బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విధిగా సమయపాలన పాటించేలా పకడ్బందీ చర్యలు చేపట్టి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, పనితీరును మెరుగుపర్చేందుకు కృషిచేస్తానని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ప్రజలందరికి సహకారంతో ముందుకు సాగుతామని వివరించారు.

## పార్కింగ్ చేసిన వాహనాలను దొంగిలించిన ఇద్దరు జూవెనీస్ బాయ్స్

### సుమారు రూ.2,20,000లక్షల వాహనాల స్వాధీనం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఇండ్లవద్ద,బార్లలవద్ద,రోడ్ల ప్రక్కన పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలను చాకచక్యంగా తస్కరించిన ఇద్దరు జువైనీస్ బాలురులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని,వారివద్దనుంచి నాలుగు ద్విచక్రవాహనాలు,రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.... నార్సింగి ప్రాంతానికి చెందిన ఇద్దరు జువెనీస్ బాలురులు దుర వ్యాసనాలకు బానిసై,తమ అవసరాలకోసం పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలను తస్కరించి, తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు బాలురలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేకంగా నార్సింగి,లంగర్‌హౌజ్ పోలీసుల సహకారంతో వారిని అదుపులోకి తీసుకుని,వారివద్దనుంచి నాలుగు ద్విచక్రవాహనాలను,రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసులు తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ కె.ఎన్. ప్రసాద్ వర్మ,కె. రఘుకుమార్,ఎస్.ఐ.లు ఎస్.కె. కవీఉద్దీన్, పి. సాయిరామ్,ఎం. మధు,న యీమ్ ఖాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్‌లో ఏ.సి.పి. శివ మారుతికి ప్రశంసా పత్రాన్ని అందజేసిన రాష్ట్ర డి.జి.పి. జితేందం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్‌లో ఏ.సి.పి.గా విధులు నిర్వహిస్తున్న శివ మారుతి,సైబర్ క్రైమ్‌లో విధులు నిర్వహిస్తూ, నేరాల నివారణకు ఎంతో కృషి చేస్తున్న ఏ.సి.పి. శివ మారుతిని బుధవారం రాష్ట్ర డి.జి.పి. కార్యాలయంలో డి.జి.పి. డా. జితేందర్ ప్రత్యేకంగా ఆయనకు ప్రశాంస పత్రాన్ని అందజేశారు. ఈ ప్రశాంస పత్రాల ప్రధానోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులుకూడ పాల్గొన్నారు.

## చలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయాలి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 25): ఈ నెల 30 తేదిన చలో హైద్రాబాద్ లేబర్ కమీషనర్ కార్యాలయం ముట్టడి విజయవంతం చేయాలని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యాక్షులు భూపాల్ పిలుపు నిచ్చారు. బుధవారం మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమనగల్లు, తలకొండపల్లి, మహేశ్వరం, కందుకూరు మండలాల కన్వీనర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భూపాల్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం దొంగ చాటుగా లేబర్ కోర్టులను తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని, అన్నారు. ఎనిమిది గంటల పనిదినాలకు బదలు 12 గంటల పనిదినాల విధానాన్ని తీసువచ్చి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. కార్మికుల హక్కులు సాధించే వరకు పోరాటం ఆగదని ఈ నెల 30 కమీషనర్ కార్యాలయం ముట్టడికి బారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ కవిత, ఏర్పుల శేఖర్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు డీకొని జీహెచ్‌ఎంసీ కార్మికురాలు దుర్మరణం



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్-25) : ఆర్టీసీ బస్సు డీకొని జీహెచ్‌ఎంసీ కార్మికురాలు దుర్మరణం చెందిన సంఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గుంతపల్లి గ్రామానికి చెందిన బరిగల రాములవమ్మ(67)జీహెచ్‌ఎంసీలో స్వీపర్‌గా పని చేస్తుంది. పని ముగించుకొని ఇంటికి వెళ్లే క్రమంలో మెట్ వద్ద హయత్‌నగర్‌కు చెందిన ఆర్టీసీ బస్సును ముందు నుంచి ఎక్కే క్రమంలో డ్రైవర్ అజాగ్రత్త వల్ల ప్రమాదవశాత్తు బస్సు ముందు టైర్ కింద పడి తీవ్రంగా గాయాపడింది. ఈ ప్రమాదంలో రాములమ్మ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

# ఐఐఎం లక్నో, టాలెంట్‌స్ప్రింట్ కలయికలో 'సేల్స్, మార్కెటింగ్'లో ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్

**- ఆధునిక వ్యూహాలతో ప్రొఫెషనల్స్‌ను శక్తివంతం చేయడమే లక్ష్యం**

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఐఐఎం లక్నో, టాలెంట్‌స్ప్రింట్ కలయికలో ప్రొఫెషనల్స్‌ను ఆధునిక వ్యూహాలతో శక్తివంతం చేయడమే లక్ష్యంగా సేల్స్, మార్కెటింగ్ లో ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌ను ప్రకటించారు. టాలెంట్‌స్ప్రింట్ అనేది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో గ్లోబల్ ఎడ్యుకేషన్ కంపెనీ. ఇక ఐఐఎం లక్నో ప్రొఫెషనల్స్ కోసం ట్రాన్స్‌ఫార్మేటివ్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లు అందిస్తుంది. ఐఐఎం లక్నో దేశంలో నాలుగో అగ్రశ్రేణి మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్. ఆన్‌లైన్ ప్రోగ్రామ్ నైపుణ్యంతో.. ప్రొఫెషనల్స్‌కు నాయకత్వం వహించే శక్తిని అందిస్తుంది. వరల్డ్ క్లాస్ ఫ్యాకల్టీ, ఆధునిక సిలబస్‌తో నెక్స్ట్ జనరేషన్ గ్లోబల్ లీడర్స్‌గా ఎదగడానికి అవసరమైన పరిజ్ఞానం అందించడమే దీని లక్ష్యం. ఈ సందర్భంగా ఐఐఎం లక్నో మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ సబ్యసాచి సిన్హా మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్‌లకు అనుకూలంగా వీకెండ్ క్లాసులు ఉంటాయన్నారు. ప్రఖ్యాత ఫ్యాకల్టీలతో 150 గంటల ఇంటరాక్టివ్ సెషన్లు కలవన్నారు. ఐదు రోజుల క్యాంపస్ లెర్నింగ్ అనుభవంతో ఈ ప్రోగ్రామ్ బిజీ ప్రొఫెషనల్స్ కోసం రూపొందించబడిందని తెలిపారు. ఈ ప్రోగ్రామ్ తమ కెరీర్‌ను ముందుకు తీసుకు వెళ్లడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టాలెంట్‌స్ప్రింట్ వ్యవస్థాపక సీఈవో, ఎండీ డాక్టర్ శాంతన పాల్ మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్ సేల్స్, మార్కెటింగ్‌లో డిజిటల్ పరిసరాలను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో సహాయపడుతుందని తెలిపారు. ఆధునిక టూల్స్, టెక్నాలజీ మాత్రమే కాకుండా వ్యాపార ప్రపంచంలో ఎలా అనుసంధానం అవుతాయో అర్థం చేసుకునే వ్యూహాత్మక అవగాహన కూడా అందిస్తామని పేర్కొన్నారు. పది నెలల ఈ ప్రోగ్రామ్ లైవ్ ఇంటరాక్టివ్ సెషన్‌లతో ప్రాక్టికల్ లెర్నింగ్‌తో ఉంటుందన్నారు. వాళ్ల ఫీల్డ్‌లో వినూత్న వృద్ధి వ్యూహాలు రూపొందించడానికి, అమలు చేయడానికి అవకాశం ఇస్తుందన్నారు. నెట్‌వర్కింగ్ అవకాశాల కోసం క్యాంపస్ సందర్శన ఉంటుందన్నారు. ఐఐఎం లక్నో క్యాంపస్‌ను ప్రత్యక్షంగా అనుభవించడం కూడా ఉందన్నారు. కోర్సు పూర్తయిన తర్వాత సర్టిఫికెట్ అందిస్తారన్నారు. ఐఐఎం లక్నో నుంచి పూర్వ విద్యార్థుల స్టేటస్ పొందుతారన్నారు. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. వ్యాపారం తాలూకా భవిష్యత్తు కస్టమర్ కేంద్రీకృతం, టెక్నాలజీ ఆధారితంగా ఉంటుంది. 2024లో ఈ దృక్పథం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. ముఖ్యంగా సేల్స్, మార్కెటింగ్ రంగాల్లో టెక్నాలజీ కేవలం ఒక సహాయకుడే కాకుండా, కస్టమర్ ప్రయాణంలో ప్రతి దశలో కీలకంగా ఉన్న యుగంలో ఉన్నాం. డిస్కవరీ నుంచి కొనుగోలు తర్వాత దశ వరకు డిజిటల్ టూల్స్ పరస్పర చర్యలను ప్రభావితం చేస్తాయి. దీంతో సేల్స్, మార్కెటింగ్ మధ్య అనుసంధానం అవసరమవుతుంది. ఈ మారుతున్న పరిసరాల్లో విజయవంతం కావాలంటే, వ్యాపారులు టెక్నాలజీని వినియోగించి ప్రతి దశలోనూ వ్యక్తిగత, సమగ్ర అనుభవాలు అందించడంపై దృష్టి పెట్టాలి. లేకపోతే వెనుకబడిపోవడానికి అవకాశం ఉంటుంది. సేల్స్, మార్కెటింగ్ ఇకపై వేర్వేరుగా పని చేయలేవు. కస్టమర్ ప్రయాణంలో ఈ రెండు విభాగాలు సజావుగా కలిసి పని చేయాలి. మార్కెట్ వేగంగా మారుతుంది. నూతన ఆవిష్కరణలు, చురుకైన పని తీరును కోరుతుంది. సంప్రదాయ సేల్స్, మార్కెటింగ్ పద్ధతులు ఇకపై చాలవు. ప్రొఫెషనల్స్ ఇకపై సమగ్ర 360 డిగ్రీల దృక్పథాన్ని కలిగి ఉండాలి. కొత్త వ్యూహాలు, టెక్నాలజీని అనుసరించాల్సిన ఉంటుంది. తద్వారా ప్రస్తుతం కస్టమర్ల అంచనాలను నెరవేర్చగలుగుతారు. ఈ విధానం వ్యాపారంలో విజయాన్ని అందించడమే కాకుండా.. కెరీర్‌లో వృద్ధిని వేగవంతం చేస్తుంది. ఐఐఎం లక్నో, టాలెంట్‌స్ప్రింట్ కలిసి అందిస్తున్న సేల్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ ప్రొఫెషనల్స్‌కు కెరీర్‌లో పురోగతిని వేగవంతం చేసే ఉద్దేశంతో రూపొందించబడింది. ఈ ప్రోగ్రామ్ వ్యూహాలు, ఆధునిక టూల్స్‌ను అందిస్తుంది. మారుతున్న మార్కెట్ అవసరాలను తీర్చడానికి అవసరమైన నైపుణ్యాలు అందిస్తుంది. మారుతున్న కస్టమర్ డిమాండ్లను అంచనా వేసి శక్తివంతమైన బ్రాండ్లను నిర్మించడానికి, విభాగాల మధ్య సమన్వయం పెంచడానికి కావాల్సిన నైపుణ్యాలు అందిస్తుంది. తద్వారా సంస్థలు, ప్రొఫెషనల్ వృద్ధిని సాధించవచ్చు. టాలెంట్‌స్ప్రింట్ గురించి: టాలెంట్‌స్ప్రింట్ 2010లో స్థాపించబడింది. ఇది ఎన్‌ఎస్‌ఈ గ్రూప్‌లో ఒక భాగం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆధారమైన గ్లోబల్ కంపెనీ. ఆధునిక నిపుణుల కోసం బూట్‌క్యాంప్‌లు, వినూత్న అభ్యాస కార్యక్రమాలు అందిస్తుంది. టాలెంట్‌స్ప్రింట్ ఫ్యూచరిస్టిక్ ప్రోగ్రామ్‌లను రూపొందించడానికి, అద్భుతమైన ఫలితాలు అందించడానికి అగ్రశ్రేణి విద్యా సంస్థలు, పెద్ద టెక్ గ్లోబల్ కార్పొరేషన్‌లతో భాగస్వామ్యం కలిగి ఉంది. దీని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ప్లాట్‌ఫారమ్ %ఐజూమ్ఘతీశ్రీ.ఖఱ%. వరల్డ్ క్లాస్ విద్యాపరమైన కఠినతను సజావుగా మిళితం చేస్తుంది. కంపెనీ లెర్నర్ ఎంగేజ్‌మెంట్ రేట్లు, అధిక కస్టమర్ డిలైట్ స్కోర్‌లు దీనిని ఇండస్ట్రీలో ప్రముఖంగా నిలిపాయి. మరింత సమాచారం కోసం, %ఖశ్రీ- వత్ంజూతీఱత్.ఏశీఏ%ని సందర్శించండి. ఐఐఎం లక్నో గురించి: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ లక్నో (ఐఐఎంఎల్) భారతదేశంలో స్థాపించబడిన మేనేజ్‌మెంట్ పాఠశాలల ప్రతిష్టాత్మక ఐఐఎం కుటుంబంలో నాలుగోది. భారతదేశ మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ ఇనిస్టిట్యూట్ ను 1984లో స్థాపించారు. అప్పటి నుంచి ఐఐఎంఎల్ ఒక మిలియన్ మంది జీవితాలను టచ్ చేసింది. విద్యార్థులను విలువ-ఆధారిత నాయకులు, నిర్వాహకులు, ప్రపంచ క్రీడాకారులుగా తీర్చిదిద్దింది. 7 %జశీఱ%లతో, 5 ఖండాల్లో 30 పైగా సంస్థలతో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. 2005లో నోయిడా (ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతం)లో ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోసం ప్రత్యేకంగా శాటిలైట్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసిన మొదటి ఐఐఎంగా అవతరించడం ద్వారా ఐఐఎంఎల్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ రంగంలో తన ప్రభావాన్ని విస్తరించింది.

# కానిస్టేబుల్ సుమ, ఈశ్వర్‌లపై చర్యలు తీసుకోవాలి

**సీఎం, మంత్రి శ్రీధర్ బాబులకు పిర్యాదు**

హైదరాబాద్/మేజర్ న్యూస్: తాను ఎక్సైజ్ ఉద్యోగి సుమ. ఈశ్వర్ నర్సి రెడ్డి లపై సీఎం, మంత్రి శ్రీధర్ బాబులకు పిర్యాదు చేసిన. బాదితులు తాను ప్రభుత్వ ఉద్యోగినని మీరు పెడుతున్న పెట్టు బడికి పూచి తనదేనని ఎక్సయిజ్ కరీంనగర్ సూపరిండెంట్ కార్యాలయంలో కానిస్టేబుల్గా పనిచేస్తున్న సుమ ఆమె భర్త సాయిని ఈశ్వర్ లపై చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం, జిల్లా మంత్రి శ్రీధర్ బాబులకు బుధవారం పిర్యాదు చేసింట్లు అరుంధతియ అనాధలు, వృద్ధుల సంక్షేమ సంఘం.ప్రతినిధులు పత్రాలను చూపారు . పెట్టిన డబ్బుకు రెట్టింపు వస్తాయని ఆశ పడితే నిండా ముంచారని కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన భాదితులు మాతంగి హనుమయ్య, ఆర్ టీ సి మాజీ ఉద్యోగులు ఎస్ ఆర్ మల్లయ్య, నర్సయ్య తదితరులు మాట్లాడుతూ కొనా నర్సి రెడ్డి ఎం డి గా ఉన్న సన్విత ఆయుర్వేదిక్, రియల్ ఎస్టేట్స్ సంస్థ తమను 2కోట్ల 50లక్షల కు పైగా,మా కు తెలిసిన ఉమ్మడి కరీంనగర్జి ల్లాలోని ఇతర ప్రాంతాల్లోని ప్రజలను సుమారు 3వందల కోట్లకు పైగా మోసం చేశారని ఆరోపించారు. నగరం లోని వనస్తలి పురం పోలీసులకు2023లో పిర్యాదు చేసింట్లు చెప్పరు. తన కూతురు నిచ్చితా ర్థం సందర్భంగా, అదే సంస్థ లో విధులు నిర్వహిస్తున్న తనకు పరిచయం ఉన్న సాయిని ఈశ్వర్,అతని భార్య సుమ, సంస్థ ఎం డి నర్సి రెడ్డి ని తీసుకు వొచ్చి ఆయర్వేదిక్, రియల్ ఎస్టేట్ లల్లో పెట్టుబ డులు పెడితే 11నెలల్లో రెట్టింపు డబ్బులు ఇస్తామని నమ్మ బలికి తన వద్ద 11లక్షలు,తన మిత్రులైన ఎస్ ఆర్ మల్లయ్య, నర్సయ్య ల వద్దకూడ 10లక్షలు వసూలు చేసుకున్నారని. నమ్మిన తామందారమూ ఇతరుల ద్వారా సుమారు 2కోట్ల 50లక్షలు సంస్థ కు కట్టించామని తెలిపారు. కాలం గడుస్తున్నా వారినుండి ఎలాంటి సమాధానం లేకపోవదడం తో సంస్థ పరిధి లోని వనస్తలిపురం పోలీసులకు పిర్యాదు చేశామని ఇప్పడి వరకు కేసు పురోగతి ఏమిటో తెలియదన్నారు విషయం లో ప్రభుత్వం జోక్యం చేసుకుని ఇంత పెద్ద దోపిడీకి పాల్పడ్డ నర్సిరెడ్డి, అతని అనుచరుడు సాయిని ఈశ్వర్ఆయన భార్య సుమ ల పైన చర్యలు నమ్మి మోస పోయిన తమాలాంటి వందలాది భాధితులకు న్యాయం చేయాలనీ విజ్ఞప్తి చేసారు.

# బైక్ పై ప్రేమికుల ముద్దుల విన్యాసం

**★నడిరోడ్డుపై రొమాన్స్ చేస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు**

**★కేసు నమోదు చేసిన బాలాపూర్ పోలీసులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):రాను రాను ప్రేమికులు రోడ్డుపైనే బరితెగించి పోతున్నారు. కనీసం రోడ్డుపైన ప్రయాణికులు ఉన్నారు. జనాలు చూస్తున్నారనే ధ్యాస మరిచి హద్దులు మీరీ ప్రవర్తిస్తున్నారు. నగర శివారు ప్రాంతమైన పహాడీ షరీఫ్ రోడ్డు నుండి బాలాపూర్ వెళ్లే రహదారిలో ఓ ప్రేమికుల జంట బైక్ పై వెళ్తూ నడిరోడ్డుపైనే ముద్దులు పెట్టు కుంటున్నారు. పెళ్లి చేసుకొని పడకగదిలో అనుభవించే సుఖాలన్నీ బైక్ పై వెళుతూ రోడ్డుపైనే ప్రేమికులు ముద్దులు పెట్టుకుంటున్నారు. ఇది చూసిన సాటి ప్రయాణికులు వారిని తిట్టుకుంటూ,మీ తల్లిదండ్రులు ఇలానే మిమ్మల్ని పెంచారా అని నాన బూతులు తిడుతున్నారు. అయితే ఈ దృశ్యాలని రోడ్డుపైన వెళ్తున్న మరో ప్రయాణికుడు తన కెమెరాలో బంధించాడు. రోడ్డుపై ఎవరు లేరు అనుకున్నారో లేక చూస్తే మాకేంటి అని అనుకున్నారో... ఆ ప్రేమికులు తమ పని తాము కాని చేస్తే సరిపోతుందనుకున్నారు. బైక్ నడుపుతున్న వ్యక్తి ముందు భాగంలో ట్యాంకు పైన అమ్మాయి కూర్చొని అబ్బాయిని గట్టిగా కౌగిలించుకొని ముద్దులు పెడుతూ నడిరోడ్డుపై హంగామా సృష్టించారు. ఇది చూసిన ప్రయాణికులు ఇలాంటి వారి వల్లే సమాజం చెడిపోతుందని అంటున్నారు. అయితే బైక్ పై వెళుతున్న జంట ఎవరు,పెళ్లి చేసుకున్నారా, చేసుకోబోతున్నారా... ఇంతగా బరితెగించి రోడ్డుపైనే వికృత చేష్టలు చేయడం పట్ల వారి అంతర్యం ఏమిటనే విషయంపై బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళాభ్యుదయానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**★నర్సప్పగూడలో లబ్ధిదారులకు మహాలక్ష్మి లబ్ధిదారులకుగ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్ పంపిణీలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు**



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25): మహిళాభ్యుదయానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నట్లు నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా ఇప్పటికే మహిళలకుఉచిత ఆర్టీసి బస్సు సౌకర్యంతో పాటు అర్హులైనవారందరికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందిస్తున్న ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్లు అందజేయడం జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో బుధవారం మాజీ సర్పంచ్ కావలి కృష్ణ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన వంటగ్యాస్ సిలిండర్ల ప్రొసిడింగుల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు ముఖ్య అతిథిగా హాజరై పంచాయతి కార్యదర్శి, రేషన్ డీలర్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు ప్రొసిడింగులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమార్థం గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ప్రగతికి బాటలు వేస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జంగా నర్సింహులు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకిరామ్, మాజీ ఎంపిటిసి దేపల్లె కుమార్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రవీందర్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు శేఖర్, మాజీ వార్డుసభ్యులు బాలరాజ్, నాయకులు సుధాకర్, గుండాల బాలరాజ్, శ్రీనివాస్, శ్రీశైలం, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయం : అందెల

బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 25): రాగన్నగూడ గ్రామం బూత్ నెంబర్ 273 లో శ్రీశ్రీ పండిట్ దీన్ దయల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని బిజెపి మెగా మెంబర్షిప్ డ్రైవ్ లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వర నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాగన్నగూడ గ్రామం బూతు నెంబర్ 273లో శ్రీ శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ మెగా మెంబర్షిప్ డ్రైవ్ లో కార్పొరేషన్ అధ్యక్షుడు తో పాటు పలువురు నేతలతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఇంటింటికి తిరుగుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు చేయించారు. శ్రీ శ్రీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ సిద్ధాంతాలు ఆలోచనలను అంకితభావంతో ఆచరించడమే ఆ మహానుభావుడికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఆయన జన్మదినాన్ని దేశవ్యాప్తంగా బిజెపి మెగా మెంబర్షిప్ డ్రైవ్ ద్వారా ప్రతి బూతులో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నారని దీనికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. అనంతరం శ్రీరాములు దీన దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేషన్ బిజెపి సభ్యత్వ నమోదు కన్వీనర్ నడికుడ యాదగిరి, స్థానిక కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఏనుగు రామిరెడ్డి, శక్తి కేంద్రం ఇన్చార్జి నిమ్మల రవికాంత్ గౌడ్, డైరెక్టర్ పుల్లారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, అంజిరెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ తోటా ప్రతాప్ రెడ్డి, భారతీయ జనతా మోర్చా అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, తిరుపతి, మహేందర్, భాస్కర్, నర్సింగ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.